RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 28 ఏప్రిల్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:277

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పై సీబీఐ విచారణకు ఒత్తిడి పెంచాలి

**ఏ కోర్టులో కేసు లేదు.. తక్షణ చర్యలపై న్యాయ నిపుణుల సూచనలు**

**కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఒత్తిడి పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది**

న్యాయ నిపుణుల సూచనల మేరకు ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై తక్షణమే విచారణ చేపట్టాలని కోరుతూ సీబీఐకి లేఖ రాయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను అదేశించారు.

అవసరమైతే సీబీఐ డైరెక్టర్ అపాయింట్‌మెంట్ తీసుకుని, నేరుగా కలిసి వినతిపత్రం సమర్పించాలని మంత్రులకు సూచించారు.

హైకోర్టు పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును, కమిషన్ ఇచ్చిన నివేదికను తప్పు పట్టలేదని, అవన్నీ చెల్లుబాటులో ఉన్నాయని న్యాయ నిపుణులు వివరించారు.

కాళేశ్వరం అంశంపై ప్రస్తుతం ఏ కోర్టులోనూ ఎలాంటి కేసు పెండింగ్‌లో లేదని న్యాయ నిపుణులు స్పష్టం చేశారు. అందువల్ల సీబీఐ విచారణ చేపట్టేందుకు చట్టపరమైన అడ్డంకులు లేవని అభిప్రాయపడ్డారు.

కాళేశ్వరంపై ఇటీవల హైకోర్టు తీర్పు నేపథ్యంలో




తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వీ తో చర్చించి ప్రభుత్వం అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళిక ను నిర్దేశించారు.

సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వీ, మంత్రి శ్రీధర్ బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రాజ్య సభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు , సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ ఈఎన్సీ శ్రీధర్, సలహాదారు ఆదిత్య నాథ్ దాస్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజార్ ప్రమాణం



హైదరాబాద్ ఏప్రిల్ 27, తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపికైన ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారిద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సహచరులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరై నూతన ఎమ్మెల్సీలకు అభినందనలు తెలిపారు. అంతకుముందు, ఆదివారం నాడు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు వీరి నియామకానికి సంబం ధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది.

**మైనార్టీల సంక్షేమమే నా లక్ష్యం: ఎమ్మెల్సీ అజారుద్దీన్**

ప్రమాణస్వీకారం అనంతరం మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రిమండలికి, టీపీసీసీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి అభివృద్ధి కోసం తాను మరింత నిబద్ధతతో కృషి చేస్తానన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, మైనార్టీల సంక్షేమంపై ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి వల్లే తనకు ఈ అవకాశం లభించిందని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే ఎత్తుపల్లాలను అధిగమిస్తూ ప్రజాసేవలో ముందుంటానని ఈ సందర్భంగా



అజారుద్దీన్ స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన తరువాత కోదండరాం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో తాను భాగమై, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు.

**అజారుద్దీన్ మంత్రి పదవి సేఫ్..**

తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు ఎట్టకేలకు తెరపడింది. గవర్నర్ కోటా కింద పెండింగ్‌లో ఉన్న 2 ఎమ్మెల్సీ పదవుల నియామక ఫైల్‌పై గవర్నర్ శివ్‌ప్రతాప్ సంతకం చేయడంతో మంత్రి అజారుద్దీన్ పదవీ గండం నుంచి గట్టెక్కారు. గత ఏడాది ఆగస్టు 30న ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం పంపిన ప్రతిపాదన అప్పటి నుండి రాజ్‌భవన్‌లో పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే.

ఈ పరిణామం మంత్రి అజారుద్దీన్‌కు అత్యంత కీలకంగా మారింది. శాసనసభ లేదా శాసనమండలిలో సభ్యత్వం లేకుండానే ఆయనను రాష్ట్ర ప్రభుత్వం మంత్రిగా ప్రమాణం చేయించింది. నిబంధనల ప్రకారం 6 నెలల గడువులోగా ఏదైనా సభలో సభ్యుడిగా ఎన్నికవ్వాల్సి ఉండగా, ఆ గడువు ముగిసే సరిగ్గా కొన్ని రోజుల ముందు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులకు ఆమోదం తెలపడం ప్రాధాన్యత సంతరించుకుంది. గవర్నర్ నిర్ణయంతో అటు ప్రభుత్వం, ఇటు అజారుద్దీన్ కు ఊరట లభించింది. దీంతో ఆయన మంత్రి పదవికి ఎదురైన సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి.

## దేశంలోని వైద్య రంగంలో 50 శాతానికి పైగా సేవలు తెలంగాణ నుంచి అందించాలన్న లక్ష్యంగా రాష్ట్రంలోని ఆసుపత్రులు అభివృద్ధి చెందాలి రేవంత్ రెడ్డి

వార్తా 2 లో

# మీడియా అకాడమీ చైర్మెన్ ఇష్టరాజ్యం

**252 జి.ఓ భూస్థాపితం కు భారీ కుట్ర**

**కొత్త కమిషనర్ కు పిర్యాదు**

**న్యాయపోరాటం కు సిద్ధమన్న సాగర్**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా ముగ్గురు సభ్యులను నియమించడంపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. సోమవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధుల బృందం కమిషనర్ ను కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తను కొనసాగుతున్న యూనియన్ నుండి ముగ్గురు అనుబంధ సంఘ సభ్యులను స్వయంగా నామినేట్ చేసి నిబంధనలకు విరుద్ధంగా గత సమావేశం లో రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ సభ్యులుగా ప్రకటించారని తెలిపారు. అంతే కాకుండా వారిని సమావేశంలో కూర్చోవడానికి అనుమతించారని అన్నారు. 252 జీవో ప్రకారం వీడియో జర్నలిస్ట్, ఫోటోశ్రీ జర్నలిస్ట్, చిన్న పత్రికల నుండి ముగ్గురు సభ్యులను గత నెల రోజుల క్రితమే అధికారికంగా ఒక్కొక్కరు చొప్పున ఎంపిక చేసి ప్రకటించారని, అదే కోటా కింద మరో ముగ్గురు సభ్యులను తాజాగా నామినేట్ చేయడం, ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు వెలువడకపోవడాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. నూతనంగా నియమించిన సభ్యులతో ఫోటో జర్నలిస్ట్ కోటా కింద ఇద్దరు, వీడియో జర్నలిస్ట్ కోట కింద ఇద్దరు, చిన్న పత్రికల కోట కింద ఇద్దరు సభ్యులు జీవో కు విరుద్ధంగా కొనసాగుతున్నారని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు . చైర్మన్ ఇష్టానుసారంగా తనకు అనుకూలమైన వ్యక్తులను సభ్యులుగా నియమించుకోవడం పట్ల వారు అభ్యంతరాన్ని తెలిపారు.

వెంటనే ఈ విషయంలో చొరవ తీసుకొని సమస్య పరిష్కరించకపోతే కోర్టులో సవాలు చేస్తామని తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, ఐ జె యు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ తదితరులున్నారు.



# ముమ్మరంగా స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ కోచింగ్ క్యాంప్స్

## జూన్ 7 వరకు 33 జిల్లాలలో స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంపులు








హైద్రాబాద్ ఏప్రిల్ 27 ; స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలోజంట నగరాల్లోని అన్ని స్టేడియాల్లో మరియు 33 జిల్లాలలో ఏప్రిల్ 24తేదీ నుండి ప్రారంభమైన వేసవి క్రీడా శిక్షణా శిబిరాలుజూన్ 6 వరకు నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులకు యువ క్రీడాకారుల నుండిఅనూహ్య స్పందన లభిస్తోందని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ తెలిపింది. జంట నగరాల్లోని స్టేడియంలో ఇప్పటికే 2 వేలకు మంది క్రీడాకారులకు పైగా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకొని ఈ క్రీడల్లో పాల్గొంటున్నట్లు స్పోర్ట్స్ అథారిటీ తెలిపింది. నగరంలోని గచ్చిబౌలి స్టేడియం, ఎల్ బి స్టేడియం, జింఖానా గ్రౌండ్,సరూర్నగర్ ఇండోర్ స్టేడియం, యూసుఫ్ గూడా కేవీబి ఆర్ ఇండోర్ స్టేడియం, ఉస్మానియా యూనివర్సిటీ సైక్లింగ్ వేలోడ్రం హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్లలో ఈ శిక్షణా శిబిరాలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దాదాపు నాలుగు దశాబ్దాల నుండి వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహించి ఎంతో మంది క్రీడా ఆణిముత్యాలను గుర్తించి ప్రోత్సహించింది స్పోర్ట్స్ అథారిటీ. సానియా మీర్జా, సైనా నెహ్వాల్, మిథాలీ రాజ్ వంటి ఎందరో క్రీడాకారులు అజారుద్దీన్, పుల్లెల గోపీచంద్ లాంటి క్రీడాకారులకు ప్రాథమిక పాఠాలు నేర్పింది స్పోర్ట్స్ అథారిటీ.

వేసవి సెలవుల్లో విద్యార్థులు సెల్ ఫోన్లు ఆన్ లైన్ గేమ్ లు,కంప్యూటర్ల కే పరిమితం కాకుండా వారికి ఆటల ద్వారా ఆరోగ్యం అందించడమే కాకుండా మనోవికాసానికి ఈ వేసవి శిక్షణ శిబిరాలు దోహదం చేస్తాయని క్రీడా శాఖ అధికారులు తెలిపారు.

అనేక ప్రైవేట్ కోచింగ్ తో పోలిస్తే స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన మైదానాల్లో అనుభవం కలిగిన కోచులు మధ్యతరగతి సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే రుసుముతో మంచి ప్రమాణాలు కలిగిన క్రీడా శిక్షణ అందిస్తున్నామని స్పోర్ట్స్ అథారిటీ తెలిపింది.

విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా క్రీడా మైదానాల వైపు ఆకర్షితులయ్యే విధంగా ఈ వేసవి శిబిరాలు

విద్యార్థుల తల్లిదండ్రులకు ఉచితంగా యోగ మరియు జుంబా డాన్స్ లలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపింది. గత వేసవి శిబిరాల్లో ప్రవేశపెట్టిన యోగా జుంబా లకు విపరీతమైన ఆదరణ లభించిందని ఈ సంవత్సరం కూడా అదేవిధంగా కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు.

గతంలో కంటే ఈ సంవత్సరం ఎక్కువ క్రీడాంశాలలో శిక్షణ ఇస్తున్నామని

అంతేకాకుండా కాకుండా గతంలో కేవలం జిల్లా కేంద్రాలకు పరిమితం అయినా ఈ వేసవి శిక్షణ శిబిరాలను ఈసారి పలు పట్టణ కేంద్రాల్లో కూడా నిర్వహించబోతున్నమని స్పోర్ట్స్ అథారిటీ తెలిపింది

ఈ వేసవి శిబిరాల్లో వివిధ క్రీడాంశాల్లో అసిస్టెంట్ కోచులుగా సేవలందించే వారికి గౌరవ వేతనం గత సంవత్సరం నుండి పెంచి అనుభవజ్ఞులైన క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తోంది .

ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొనబోతున్న క్రీడాకారులు విద్యార్థులను ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకోవాలని వారి సమాచారాన్ని భవిష్యత్తులో క్రీడా అవసరాలకు వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది.

యువతను మైదానాల వైపు మళ్లించడానికే ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలమేరకు గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఇచ్చే విధంగా ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ముమ్మరంగా ఏర్పాటు చేసినట్లు యువ క్రీడాకారులు,విద్యార్థులు ఈ శిబిరాల్లో అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా స్పోర్ట్స్ అథారిటీ ఏర్పాట్లు చేసినట్లు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తెలిపారు. ఈ శిబిరాల్లో పాల్గొంటున్న క్రీడాకారుల సమాచారాన్ని నిక్షిప్తం చేస్తున్నామని ఆయన తెలిపారు.

అసిస్టెంట్ కోచులుగా సేవలందించే వారి వివరాలను కూడా ఆన్ లైన్లో కొందుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము చేపడుతున్న క్రీడా ప్రోత్సాహక విధానాల వల్ల క్రీడల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెరుగుతోందని అందుకే ఈ శిబిరాలకు అనూహ్య స్పందన లభిస్తుందని ఆయన వివరించారు

# పెద్దపులి దోబూచులాట...

అదిలాబాద్, ఏప్రిల్ 27, ఐదు నెలలుగా పెద్దపులి జనావాసాల వైపు తిరుగుతూ మరికొన్ని రోజులు అడవిబాట పడుతూ అటవీశాఖ అధికారులను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు అయితే తాగిస్తోంది.. అటవీమార్గంలోకి వెళ్లినట్లే వెళ్లి హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకుంటున్న గంటల వ్యవధిలోనే జనావాసాల మధ్య పాదముద్రలతో కనిపిస్తూ అజడి రేపుతోంది.. దీంతో ఉరుకులు పరుగులు పెట్టి అప్రమత్తం చేస్తున్న అటవీశాఖ అధికారులు ప్రజల నుంచి మాత్రం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. వీరు కావాలనే దీనితో కాలక్షేపంచేస్తున్నారని కొంత మంది అంటుంటే అది జనావాసాల వద్ద సునాయాశంగా దొరికే ఆవులకోసం వస్తుందని మరికొందరు అంటున్నారు..

మొత్తం మీద గడచిన అయిదు నెలలుగా మాత్రం పెద్దపులి తీవ్ర అలజడి అయితే సృష్టిస్తోంది. పోలవరం జిల్లా నుంచి గోదావరి దాటి తూర్పుగోదావరి జిల్లాలోకి ప్రవేశించిన పెద్దపులి రాజానగరం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే కోరుకొండ మండలంలోకి ప్రవేశించింది. అక్కడి నుంచి పాండవుల మెట్ట ప్రాంతంలో రెండురోజుల పాటు దాక్కున్న పెద్దపులి స్థానిక రైతులను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసింది. పగటి పూట కొండప్రాంతంలో విశ్రాంతి తీసుకోవడం, రాత్రి వేళల్లో కొండ దిగి స్థానికంగా ఉండే పంటపొలాల్లోకి చొరబడి అక్కడ ఉన్న పిల్ల కాలువల్లో దాహం తీర్చుకోవడం చేస్తుందంటున్నారు. పులికి ఏర్పాటు చేసిన ట్రాకింగ్ రేడియో కాలర్ ద్వారా పులికదలికలను గుర్తిస్తున్న అటవీశాఖ అధికారులు తాజాగా మునగాల కొండపై ఉన్నట్లు గుర్తించారు. ఇదిలా ఉంటే మళ్లీ తాజాగా మళ్లీ పెద్దపులి పోలవరం జిల్లాలోకి ప్రవేశించిందని తెలుస్తోంది. దేవీపట్నం మండలం కొత్తవీధి, బూరుగుబంద గ్రామాల మధ్య ఉన్న కొండపైన పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు.గత ఏడాది డిసెంబర్ నెలలో ఏలూరు జిల్లా బుట్టాయగూడెం ఏజెన్సీ ప్రాంతంలో పెద్దపులి కదలికలను గుర్తించారు అటవీశాఖ అధికారులు.. ఏలూరుజిల్లాలో మూడు వారాలపాటు తీవ్ర అలజడి రేపిన పెద్దపులి పోలవరం జిల్లాలోకి ప్రవేశించింది.

ఆతరువాత తూర్పుగోదావరి జిల్లాలోకి ప్రవేశించిన పెద్దపులి రాజమండ్రి రూరల్ ప్రాంతంలో తీవ్ర అలజడే రేపింది. వరుసగా రైతుల పొలాల్లోకి చొరబడి పశువులపై దాడిచేసి చంపేసిన పెద్దపులి అక్కడి నుంచి అప్పటి అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలో ఉండే మండపేట నియోజకవర్గం రాయవరం మండలం కూర్మాపురం ప్రాంతంలో పిబ్రవరి 6వ తేదీన రాత్రి 7 గంటల ప్రాంతంలో ఎట్టకేలకు అటవీశాఖ అధికారులకు పట్టుబడింది.ఆ తరువాత విశాఖపట్నం పెద్దపులులు సంరక్షణ కేంద్రానికి తరలించి అక్కడ చికిత్స అందించిన అధికారులు పిబ్రవరి 14న పాపికొండల నేషనల్ పార్క్ పరిధిలోని అడవిలో వదిలిపెట్టారు. వదిలినప్పటి డ్రోన్ వీడియోలను కూడా ఫారెస్ట్ అధికారులు విడుదల చేశారు. అయితే కేవలం వారం రోజుల వ్యవధిలోనే అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోకి ప్రవేశించిన పెద్దపులి అక్కడి నుంచి పోలవరం జిల్లా దేవీపట్నం పరిసర ప్రాంతాల్లో సంచరించి ఆవులను చంపింది. అక్కడి నుంచి తూర్పుగోదావరి జిల్లాలోని మల్లవరం ప్రాంతంలో అలజడి రేపింది. అక్కడి నుంచి ఏలేరు రిజర్వాయరు వద్ద గోదావరిని ఈదుకుని కాకినాడ జిల్లాలోకి ప్రవేశించింది. జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోని అటవీప్రాంతానికి ఆనుకునిఉన్న జనావాసాల వైపు వచ్చి తీవ్ర భయ భ్రాంతులను సృష్టించింది. మళ్లీ పోలవరం జిల్లా వైపుగా వెళ్లి అడవిబాట పట్టింది.. తాజాగా పోలవరం జిల్లా నుంచి తూర్పుగోదావరి జిల్లాలోకి, అక్కడి నుంచి మళ్లీ పోలవరం జిల్లా పరిధిలోని దేవీపట్నం వైపుగా వెళ్లినట్లు దానికి అమర్చిన శాటిలైట్ రేడియో కాలర్ ద్వారా గుర్తించారు అధికారులు.పెద్దపులిని పట్టుకునేందుకు పూణే నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలు తీవ్రంగా కృషిచేస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని అటవీశాఖకు చెందిన హనుమాన్ బృందాలు, అటవీశాఖ సిబ్బంది నిరంతరం పెద్దపులిని బంధించేందుకు ప్రయత్నిస్తున్నారంటున్నారు. అయితే ట్రాంక్వ లైజింగ్ రెస్క్యూ టీమ్ పూణే నుంచి వచ్చినా పెద్దపులిని మాటు వేసి దానిని ట్రాంక్‌లైజ్ చేయాలని చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. మొత్తం మీద చిక్కక, దొరకక పెద్దపులి ముప్పు తిప్పలు పెడుతుండగా ప్రజలు, రైతులు మాత్రం అటవీశాఖ అధికారులపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి కొత్త కష్టాలు

హైదరాబాద్. ఏప్రిల్ 27, కల్వకుంట్ల కవిత 'తెలంగాణ రాష్ట్ర సేన' పేరుతో కొత్త పార్టీని ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాఫిక్‌గా మారింది. గతంలోని ఉద్యమ పార్టీ టీఆర్ఎస్.. బీఆర్ఎస్‌గా పేరు మార్చుకోవటం, ఆ సెంటిమెంట్ శూన్యాన్ని భర్తీ చేసేలా 'ఝీూ' అక్షరాలతోనే పార్టీని ప్రారంభించడం వ్యూహంలో భాగమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కేవలం కొత్త పార్టీ స్థాపన మాత్రమే కాదని.. కేటీఆర్, హరీష్ నాయకత్వాన్ని ఆధిపత్యాన్ని వ్యతిరేకించే శ్రేణులకు ప్రత్యామ్నాయ వేదికగా బీఆర్ఎస్ ఓటు బ్యాంకును చీల్చే అడుగని అంటున్నారు.తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పొలిటికల్ పార్టీని ప్రకటించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రాష్ట్ర సేన పేరుతో పార్టీని ప్రకటించారు. గతంలో తన తండ్రి కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి పేరులోని అదే అక్షరాలు వచ్చేలా తెలంగాణ రాష్ట్ర సేన అని పేరు పెట్టడం వెనుక వ్యూహం దాగి ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కేవలం ఒక పార్టీ స్థాపన మాత్రమే కాదని.. బీఆర్ఎస్ మూలాలను దెబ్బతీసే ఒక వ్యూహాత్మక అడుగుగా చెబుతున్నారు.బీఆర్ఎస్ పార్టీకి దీనివల్ల ఎదురయ్యే ప్రధాన నష్టం సెంటిమెంట్ హ్యాకింగ్. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ప్రజల గుండెల్లో 'టీఆర్ఎస్' అనే పేరు బలంగా నాటుకుపోయింది. టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చిన తర్వాత ఆ పాత పేరుపై ఒక రకమైన శూన్యం ఏర్పడింది. ఇప్పుడు కవిత అదే పేరుతో పార్టీని పెట్టడం ద్వారా పాత ఉద్యమకారులను, తెలంగాణ వాదులను తన వైపు తిప్పుకునే అవకాశం ఏర్పడిందని అంటున్నారు. ఇక ఇవాళ పార్టీ ఆవిర్భావ సభలో కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయిందని అందుకే తాను తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంటే ప్రజల్లో ఉన్న తెలంగాణ సెంటిమెంట్‌ను తిరిగి రగిల్చేలా ఆమె వ్యూహాత్మకంగా టీఆర్ఎస్ పేరుతో పార్టీ పెట్టినట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇది బీఆర్ఎస్‌కు కష్టాలు తెచ్చిపెట్టే అవకాశం ఉంటుందని అంటున్నారు.దాంతో పాటు తెలంగాణ జాగృతి ద్వారా కవితకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో అనుచర వర్గం ఉంది. ఇన్నాళ్లూ బీఆర్ఎస్ కోసం పనిచేసిన ఈ శ్రేణులు ఇప్పుడు కొత్త పార్టీ వైపు చూసే ఛాన్స్ ఉందని... కేటీఆర్ నాయకత్వాన్ని వ్యతిరేకించే వారు లేదా బీఆర్ఎస్‌లో తగిన గుర్తింపు దక్కని ద్వితీయ శ్రేణి నాయకులకు ఇప్పుడు కవిత పార్టీ రూపంలో ఒక ప్రత్యామ్నాయ వేదిక దొరికినట్లయిందని అంటున్నారు. పార్టీ వ్యవస్థ లోపల ఇలాంటి చీలిక రావడం వల్ల ఎన్నికల సమయంలో క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ బలహీనపడటం ఖాయమని విశ్లేషిస్తున్నారు.మహిళా ఓటు బ్యాంకు విషయంలో బీఆర్ఎస్ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి రావచ్చునని అంటున్నారు. బతుకమ్మ ఉత్సవాలు, ఇతర కార్యక్రమాల ద్వారా మహిళలతో కవితకు ఉన్న అనుబంధం ఇప్పుడు ఓట్లుగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే ఒకే కుటుంబం నుంచి రెండు పార్టీలు, నాయకులు విడిపోవడం వల్ల.. ప్రత్యర్థులైన కాంగ్రెస్, బీజేపీలకు అనుకూలంగా మారి బీఆర్ఎస్ గెలుపు అవకాశాలను సంక్లిష్టంగా మారుస్తుందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా కవిత 'టీఆర్ఎస్' వ్యూహం ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాలి మరి.

### ముందున్న మాస్టర్ స్ట్రోక్

కవిత పార్టీకి గనుక కారును పోలిన గుర్తు కేటాయిస్తే.. బీఆర్ఎస్‌కు తీవ్ర నష్టం చేకూరుస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కవిత ఇప్పటికే టీఆర్ఎస్ పేరు ద్వారా బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టేందుకు ఎత్తు వేశారని.. ఒకవేళ ఆమెకు కేటాయించే గుర్తు కూడా కారు ఆకారంలోనో, దానికి దగ్గరగానో ఉంటే ఓటు బ్యాంకు చీలిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి పడాల్సిన ఓట్లు, పొరపాటున కవిత పార్టీకి పడితే అది పరోక్షంగా కాంగ్రెస్ లేదా బీజేపీ వంటి ఇతర ప్రధాన పార్టీలకు లాభం చేకూరుస్తుందని చెబుతున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ కారు గుర్తును పోలిన గుర్తులపై బీఆర్ఎస్ ఈసీకి ఫిర్యాదు చేస్తూనే ఉందనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు.తెలంగాణలో ఇప్పటికీ కారు, టీఆర్ఎస్ అంటే వేర్వేరు కావనే అభిప్రాయం ఉంది. ప్రజల మనసులో టీఆర్ఎస్ అంటేనే కారు గుర్తు అని బలంగా నాటుకుపోయి ఉంది. ఇప్పుడు కవిత ఝీూ పేరును తన సొంతం చేసుకున్నారు. రేపు ఎన్నికల గుర్తు కారును పోలేలా, ప్రజలను కన్ఫ్యూజ్ చేసేలా ఉంటే బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదం ఏర్పడవచ్చునని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇలా కవిత అసలు మాస్టర్ స్ట్రోక్ ముందుందని.. కారును పోలిన గుర్తును తెలంగాణ రాష్ట్ర సేనకు కేటాయిస్తే బీఆర్ఎస్‌కు కోలుకోలేని నష్టం తప్పదని అంటున్నారు

# సెగలు కక్కుతున్న నార్త్ తెలంగాణ

అదిలాబాద్, ఏప్రిల్ 27, ప్రపంచంలోని అత్యంత వేడి నగరాల జాబితాలో ఇప్పటికే ఆదిలాబాద్ ఉండగా.. తాజాగా తెలంగాణ నుంచి రామగుండం, కొత్తపేట, మంచిర్యాల పట్టణాలు కూడా ఈ జాబితాలో చేరాయి. ప్రాణ ఎయిర్ ఏక్యూఐ పోర్టల్ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. రామగుండం ప్రపంచవ్యాప్తంగా 59వ స్థానంలో నిలిచింది. ఇక్కడ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్ నుంచి 44.4 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణలో భౌగోళిక పరిస్థితులు, పొడి గాలుల ప్రభావం వల్లే ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.తెలంగాణలోని భానుడు భగ్గుమంటున్నాడు. ఎంతలా అంటే.. ఉష్ణోగ్రతలు ప్రపంచ రికార్డులను తాకుతున్నాయి. అంతర్జాతీయంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న టాప్-100 నగరాల జాబితాలో ఇప్పటికే ఆదిలాబాద్ ఉండగా.. తాజాగా మరో మూడు తెలంగాణ పట్టణాలు ఈ జాబితాలోకి చేరాయి. రామగుండం, మంచిర్యాల, కొత్తపేట ప్రాంతాల్లో భానుడు తన ఉగ్రరూపాన్ని చూపిస్తున్నాడని ప్రాణ ఎయిర్ ఏక్యూఐ పోర్టల్ వెల్లడించింది. ఉష్ణోగ్రతల ఆధారంగా నిరంతరం మారుతూ ఉండే ఈ జాబితాలో.. శనివారం నాటి గణాంకాల ప్రకారం రామగుండం 59వ స్థానంలో నిలిచి గ్లోబల్ హాట్‌స్పాట్‌గా మారింది.జాబితాలోని ఇతర వివరాలను పరిశీలిస్తే.. మంచిర్యాల 64వ స్థానంలో, కొత్తపేట 76వ స్థానంలో, ఆదిలాబాద్ 91వ స్థానంలో నిలిచాయి. ఈ నాలుగు ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్ నుంచి 44.4 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి. జాతీయ స్థాయిలో ఉత్తరప్రదేశ్‌లోని బండా, మహారాష్ట్రలోని అకోలా, భుసావల్, జల్గావ్, రాజస్థాన్‌లోని జైసల్మేర్ నగరాలు తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి. భారతదేశంలోని చాలా నగరాలు ఈ జాబితాలో ఉండటం దేశవ్యాప్తంగా కొనసాగుతున్న తీవ్రమైన వడగాల్పుల పరిస్థితిని ప్రతిబింబిస్తోంది.వాతావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఈ స్థాయి ఎండలు నమోదు కావడం భౌగోళికంగా ఆశ్చర్యకరం ఏమీ కాదని అంటున్నారు. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతానికి సరిహద్దుగా ఉండే ఆదిలాబాద్, మంచిర్యాల వంటి జిల్లాలు సహజంగానే వేడి ఎక్కువగా ఉండే ప్రాంతాలని అంటున్నారు.

# కుటుంబం అనుమానస్పద మృతి

ఖమ్మం భర్త, కూతురిని చంపి మూడు రోజులుగా మృతదేహాలతోనే మహిళ ఉంటున్న దారుణం బయటపడింది. చిన్న కూతురు, తల్లి పరిస్థితి విషమంగా వుడడంతో వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఓ దినపత్రికలో జర్నలిస్టుగా పని చేస్తున్న అనంతనగర్ ప్రాంతానికి చెందిన కొణతల రాము(29) అనే వ్యక్తి, నేలకొండపల్లి మండలం బుర్హాన్పురం ప్రాంతంలో భార్య రమ్య, కూతుళ్లు దివ్య నైనీ(5), దీక్షలతో నివాసం ఉంటూనాడు. లుగు రోజులుగా భర్తకు ఎవరు ఫోన్ చేసినా అనారోగ్యంతో ఉన్నాడని అందుకే తాను మాట్లాడుతున్నానని రమ్య చెబుతోంది. ఆదివారం ఉదయం పక్కింటి మహిళ వచ్చి పిలవగా దుప్పటి కప్పుకుని వచ్చి తలుపు తీసిన రమ్య, దుర్వాసన ఏంటని అడగగా ఇంట్లో ఎవరికీ ఆరోగ్యం బాగాలేదని అందుకే శుభ్రం చేయలేదని సమాధానం చెప్పింది. ఆదివారం సాయంత్రం ఇంటికి వచ్చి తలుపు కొట్టగా ఎంతకూ స్పందించకపోవడం, ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో రమ్య సోదరుడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తలుపులు పగలగొట్టి చూడగా మంచం కింద రాము, దివ్యనైనీ మృతదేహాలు, పక్కనే రమ్య, దీక్ష అపస్మారక స్థితిలో ఉండడం చూసి పోలీసులు ఆశ్చర్యపోయారు. పరిస్థితి విషమంగా ఉండడంతో రమ్య, దీక్షలను ఆసుపత్రికి తరలించారు.

రమ్య తన భర్త, కూతురిని హతమార్చి మూడురోజులుగా మృతదేహాలతో ఉంటూ, చిన్నకూతురిని సైతం హత్య చేసేందుకు ప్రయత్నించిందని, విషయం బయట పడుతుందని భయంతో తాను కూడా ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసుల అనుమానం కారణాలు చెప్పడానికి రమ్య నిరాకరించిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# కొనసాగుతున్న ఇంధన కొరత

విజయవాడ ఎన్టీఆర్ జిల్లా లో ఇంధన కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ముఖ్యంగా (హెచ్పీసీఎల్), (బిపిసిఎల్) డిపోల్లో డీజిల్ సరఫరా అంతరాయం ఏర్పడటంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. విశాఖపట్నం నుంచి రావాల్సిన డీజిల్ తక్కువ మోతాదులో చేరుతున్నందున కొండపల్లి డిపోల్లో నిల్వలు తగ్గిపోయాయి. దీంతో అక్కడి నుంచి ప్రకాశం, ఏలూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాలకు సరఫరా కావాల్సిన డీజిల్ అరకొరగానే పంపిణీ అవుతోంది. డీజిల్ లోడింగ్ కోసం హెచ్పీసీఎల్, బిపిసిఎల్ డిపో ముందుకు వందలాది ట్యాంకర్ లారీలు చేరుకుని గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. సరఫరా ఆలస్యం కారణంగా ట్రాన్స్పోర్ట్ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇక పెట్రోల్ బంకుల యాజమాన్యాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రోజూ ఇండెంట్ పెట్టినా, రెండు మూడు రోజులకోసారి మాత్రమే డీజిల్ అందుతోందని చెబుతున్నారు. దీంతో బంకుల వద్ద డీజిల్ కోసం వాహనదారులు భారీగా క్యూ కడుతున్నారు. ప్రత్యేకంగా విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారి పై పరిస్థితి మరింత తీవ్రమైంది. డీజిల్ కోసం లారీలు, కార్లు బంకుల ముందు బారులు తీరడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం కలుగుతోంది. ఇంధన కొరత త్వరగా పరిష్కరించకపోతే రవాణా, వ్యవసాయ రంగాలపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# కొత్త లుక్ లో జగన్



విజయవాడ, ఏప్రిల్ 27, వైఎస్సార్సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు బయలుదేరారు. తన కుటుంబ సభ్యులతో కలిసి యూరప్‌లోని పలు దేశాలను సందర్శించేందుకు ఆయనకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం అనుమతిని ఇచ్చింది. వాస్తవానికి ఈనెల 20వ తేదీ నుంచే పర్యటన ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఐదు రోజులు ఆలస్యంగా.. బెంగళూరు విమానాశ్రయం నుంచి విదేశాలకు ప్రయాణమయ్యారు. కోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ ప్రకారం మే 15వ తేదీ వరకు ఆయన యూరప్‌లో గడపనున్నారు.ఈ పర్యటనలో జగన్మోహన్ రెడ్డి డ్రెస్సింగ్ స్టైల్ అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా ఏపీలో రాజకీయ కార్యక్రమాల్లో ఉన్నప్పుడు వైట్ షర్ట్, ఖాకీ లేదా గోధుమ రంగు ప్యాంటు, సాధారణ చెప్పులతో అత్యంత నిరాడంబరంగా కనిపించే జగన్.. ఈసారి ట్రెండీ లుక్‌లో దర్శనమిచ్చారు. బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఆయన జీన్ షర్ట్, జీన్ ప్యాంట్, షూస్, ఖరీదైన వాచీ ధరించి కనిపించారు. ఎయిర్‌పోర్టులోని ప్రయాణికులు, అభిమానులు జగన్ సరికొత్త అవతారాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఆయనతో ఫోటోలు దిగేందుకు, వీడియోలు తీసేందుకు పోటీ పడ్డారు. ప్రస్తుతం ఈ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.జగన్ ఇలా కొత్త లుక్‌లో కనిపించటం ఇదే మొదటిసారి కాదని.. ఆయన విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ తన లుక్‌లో మార్పులు చూపిస్తుంటారని అభిమానులు చర్చించుకుంటున్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి కూడా విదేశీ పర్యటనలకు వెళ్లే సమయంలో సూట్, షూ ధరించి స్టైలిష్‌గా కనిపించేవారని.. జగన్ ఇప్పుడు తన తండ్రి బాటనే అనుసరిస్తున్నారని వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాయి. రాజకీయాల్లో ఎప్పుడూ సీరియస్‌గా కనిపించే తమ నాయకుడు.. ఇలా రిలాక్స్‌డ్ మూడ్‌లో కనిపించడం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మే 15 వరకు సాగే ఈ వ్యక్తిగత పర్యటనలో ఆయన కుటుంబ సభ్యులతో సమయం గడపనున్నారు. పర్యటన ముగిసిన వెంటనే ఆయన తిరిగి తాడేపల్లిలోని తన నివాసానికి చేరుకుంటారు. ఆ తర్వాత మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నం కానున్నట్లు వైసీపీ శ్రేణులు వెల్లడిస్తున్నాయి.ఈసారి ఆయన పర్యటన కంటే, ఆయన వేసుకున్న బ్లూ డెనిమ్ డ్రెస్సుపై వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న హడావుడే ఇప్పుడు నెటిజన్లకు పెద్ద వినోదంగా మారింది. బెంగళూరు విమానాశ్రయంలో దిగిన ఆ ఫోటోలను పట్టుకుని, కూల్ లుక్ , స్టైలిష్ సీఎం అంటూ ఎలివేషన్లు ఇస్తున్నారు.వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ఎంత కష్టపడి ఆ లుక్‌ని కొత్తగా ప్రొజెక్ట్ చేద్దామని చూస్తున్నా.. షార్ప్ ఐ ఉన్న నెటిజన్లు మాత్రం అసలు గుట్టు కనిపెట్టేశారు. జగన్ రెడ్డి వేసుకున్న ఆ డెనిమ్ షర్ట్, ప్యాంటు కొత్తవేమీ కావు. సరిగ్గా గత ఏడాది లండన్ టూర్ వెళ్లినప్పుడు కూడా ఆయన ఇవే బట్టల్లో దర్శనమిచ్చారు. పాత ఫోటోలను తీసి పక్కన పెడితే, డ్రెస్సింగ్ స్టైల్ లో ఇసుమంతైనా మార్పు లేదని తేలిపోయింది. బహుశా ఆయనకు ఆ బ్రాండ్ మీద ఉన్న మక్కువో లేక సింప్లిసిటీ అనిపించుకోవాలనే తాపత్రయమో కానీ, కొత్తగా ఏదో జరిగిపోయిందని బిల్డప్ ఇవ్వడం మాత్రం అతిగా అనిపిస్తోంది.గతంలో సంక్షేమ పథకాలు, బటన్ నొక్కుడు గురించి గప్పాలు కొట్టుకునేవారు. ఇప్పుడు చెప్పడానికి అవేమీ లేకపోవడంతో, చివరకు తమ నాయకుడి ఇటాలియన్ బ్రాండ్ షూలు, పాత డెనిమ్ డ్రెస్సుల మీద కూడా విశ్లేషణలు చేయాల్సి వస్తోంది. మా నాయకుడు బ్లూ డ్రెస్సులో అదిరిపోయాడు అని పోస్టులు పెట్టడం చూస్తుంటే, వైసీపీ దగ్గర అసలు రాజకీయ అజెండా ఖాళీ అయిపోయిందని, అందుకే ఇలాంటి డ్రెస్సింగ్ ఎలివేషన్ల మీద ఆధారపడుతున్నారని విశ్లేషకులు సెటైర్లు వేస్తున్నారు.

# పీఏగా ట్రాన్స్ జెండర్

గుంటూరు, ఏప్రిల్ 27, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి వినూత్న నిర్ణయం తీసుకున్నారు. సమాజంలో వివక్షకు, అవమానాలకు గురౌతున్న ట్రాన్స్‌జెండర్‌కు అండగా నిలబడ్డారు గల్లా మాధవి. తన కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్‌కు ఉద్యోగం కల్పించి.. తన నిబద్ధతను మాటల్లో కాకుండా, చేతల్లో చేసి చూపించారు. ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రదమైన జీవనోపాధి కల్పించే దిశగా.. తన వ్యక్తిగత సహాయకురాలిగా ట్రాన్స్‌జెండర్‌ను నియమించుకుని సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద, రైళ్లల్లో ట్రాన్స్‌జెండర్లను గమనించినప్పుడు ఎందుకు వీరిలా ఉంటున్నారని తనకు అనిపించేదని గల్లా మాధవి చెప్తున్నారు. ఇదే విషయాన్ని వాళ్లను అడిగినప్పుడు సమాజంలో అందరూ తమను వెలివేసినట్లుగా చూస్తున్నారని.. తమను ఎవరూ ఆదరించటం లేదని తనతో చెప్పినట్లు తెలిపారు.ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. చదువు లేకపోవటంతో వారు వెనకబడుతున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే వీరిలోనూ కొంతమంది చదువుకున్న వారు ఉన్నారన్న గల్లా మాధవి.. ఇటీవల తిరుపతి పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న ట్రాన్స్‌జెండర్లు తమకు వారి సమస్యలు చెప్పుకున్నారని అన్నారు. దీంతో వారికి ఏదైనా పరిష్కారం చూపించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కుక్కల హక్కులు, వాటిని కాపాడాలని పోరాడే ప్రస్తుత రోజుల్లో ..ట్రాన్స్‌జెండర్ల కోసం మాత్రం ఆలోచించేవారు తక్కువయ్యారని గల్లా మాధవి అభిప్రాయపడ్డారు. ఏప్రిల్ ఆరో తేదీన ట్రాన్స్‌జెండర్ అయిన ఓ అమ్మాయి తన వద్దకు వచ్చి, తాను బీకాం చదువుకున్నానని, ఉపాధి కల్పించాలని కోరిందని.. దీంతో తన కార్యాలయంలో ఉద్యోగం కల్పించినట్లు గల్లామాధవి వివరించారు. ఇంకో నలుగురు వచ్చినా కూడా ఉద్యోగం కల్పించే ప్రయత్నం చేస్తానని అన్నారు.మరోవైపు ట్రాన్స్‌జెండర్లకు కూడా మిగతా వారితో పాటుగా సమాజంలో గౌరవం, హోదా, సమానత్వం కావాలని గల్లా మాధవి ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు పింఛన్లు, ఇళ్లు అందిస్తూ వారికి అండగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే గల్లా మాధవి వెల్లడించారు.గల్లా మాధవి నిర్ణయం ఇతర ప్రజాప్రతినిధులకు ఒక 'గోల్డెన్ స్టాండర్డ్' అని మంత్రి లోకేష్ అభివర్ణించారు. మానవత్వాన్ని చాటిచెబుతూ అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ఆమెకు ప్రత్యేకంగా సెల్యూట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో సామాజిక న్యాయాన్ని చూపిస్తూ గల్లా మాధవి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు. ట్రాన్స్‌జెండర్ల పట్ల సమాజంలో ఉన్న దృక్పథాన్ని మార్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే గల్లా మాధవి ఈ సందర్భంగా వెల్లడించారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద, రైళ్లలో వారు పడుతున్న కష్టాలు చూసి చలించిపోయానని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా ట్రాన్స్‌జెండర్ల సాధికారత కోసం ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## మేడిపల్లి పరిధిలో వరుస చోరీలు?

# ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి దోపిడీ

మేడ్చల్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా రెండు చోరీ ఘటనలు వెలుగుచూసి స్థానికులను ఆందోళనకు గురిచేశాయి. గుర్తు తెలియని దొంగలు ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదు, విలువైన వస్తువులను దోచుకెళ్లిన ఘటనలు నమోదయ్యాయి. మొదటి ఘటనలో చెంగిచెర్ల ఆర్టీసీ కాలనీలో నివసిస్తున్న పల్సం కార్తీక్ కుమార్ (26) తన తల్లితో కలిసి ఏప్రిల్ 25న స్వగ్రామానికి వెళ్లగా, ఏప్రిల్ 26 ఉదయం పొరుగువారి ద్వారా ఇంటిలో చోరీ జరిగినట్లు సమాచారం అందింది. ఇంటికి చేరుకున్న అతను ప్రధాన తలుపు తాళాలు పగులగొట్టబడ్డాయని గమనించాడు. బెడ్‌రూమ్‌లోని బీరువా నుండి సుమారు 20 తులాల వెండి, 5 గ్రాముల బంగారు ఉంగరం, 43 అంగుళాల ఎంఐ టీవీ, నగదు రూ.18,000 దొంగిలించబడినట్లు గుర్తించారు. రెండో ఘటనలో పర్వతాపూర్‌లో నివసిస్తున్న ఆకుల మధుసూదన్ (41) ఏప్రిల్ 24న బంధువుల మరణ కార్యక్రమానికి వెళ్లి, ఏప్రిల్ 26న తిరిగి వచ్చాడు. ఇంటి వెనుక తలుపు పగులగొట్టబడి ఉండగా, లోపల సామగ్రి అస్తవ్యస్తంగా కనిపించింది. బెడ్‌రూమ్ అల్మారాలు తెరిచి, సుమారు 30 తులాల వెండి ఆభరణాలు దొంగిలించబడ్డాయి. ఈ రెండు ఘటనలపై బాధితులు ఫిర్యాదు చేయడంతో మేడిపల్లి పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దొంగలను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రాంతంలో వరుస చోరీలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

# వాకింగ్ ట్యాక్స్ ఆరోపణలు నిజం కాదు..

విశాఖపట్టణం, ఏప్రిల్ 27, విశాఖపట్నంలో పార్కులలో నడకపై వాకింగ్ ట్యాక్స్ విధిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం దీనిపై క్లారిటీ ఇచ్చింది. విశాఖలో వాకింగ్ ట్యాక్స్ అనేది పూర్తిగా అవాస్తవమన్న ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం.. శివాజీ పార్కు, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నామమాత్రపు రుసుం వసూలు చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని.. కొంతమంది కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని క్లారిటీ ఇచ్చింది.ప్రస్తుత సోషల్ మీడియాలో యుగంలో నిత్యం ఎన్నో రకాల వార్తలు, వీడియోలు వైరల్ అవుతుంటాయి. అందులో కొన్ని వాస్తవాలు ఉంటే.. మరికొన్ని అబద్ధాలు, అసత్యాలు ఉంటుంటాయి. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో ఇటీవల వైరల్ అయ్యింది. విశాఖపట్నంలో నడిస్తే కూడా పన్ను కట్టాలని.. మున్సిపల్ స్టేడియాలు, పార్కులలో నడవాలంటే రూ.720 చెల్లించాలంటూ నెట్టింట కొన్ని వార్తలు వైరల్ అయ్యాయి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇండోర్ స్టేడియం సహా పార్కులలో యూజర్ ఛార్జీలు చెల్లించాలంటూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం క్లారిటీ ఇచ్చింది.విశాఖపట్నం పార్కుల్లో నడకపై వాకింగ్ ట్యాక్స్ విధిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జీవీఎంసీ స్పష్టం చేసినట్లు ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం వెల్లడించింది. ఈ అంశంపై కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలిపింది. ప్రజల ఆరోగ్యం కోసం జీవీఎంసీ గత రెండు సంవత్సరాల కాలంలో సుమారు రూ.35 కోట్లతో 45 పార్కులను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసినట్లు వెల్లడించింది. మరో రూ.30 కోట్లు ఖర్చు చేసి క్రీడా స్టేడియాలు, ఆట స్థలాలను ఆధునీకరించినట్లు తెలిపింది. విశాఖపట్నంలోని ఏ ఓపెన్ పార్కులోనూ ప్రస్తుతం వాకర్స్ నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదని క్లారిటీ ఇచ్చిందిఅయితే శివాజీ పార్కులో మాత్రం గత పాతికేళ్లుగా రూ.5 నామమాత్రపు రుసుం వసూలు చేస్తున్నారని.. మిగతా 180 పార్కులలో ఎలాంటి వాకింగ్ ఫీజు లేదని ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. రూ.18 కోట్ల వ్యయంతో స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని.. దీనిని జీవీఎంసీ స్వయంగా నిర్వహిస్తోందని పేర్కొంది. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో వాకర్స్ కోసం తాగునీటి సౌకర్యం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారని.. దీని నిర్వహణ ఖర్చుల కోసం రోజుకు రూ.2 చొప్పున.. నెలకు రూ 60 , ఏడాదికి రూ.720 నామమాత్రపు రుసుం వసూలు చేస్తున్నట్లు వెల్లడించింది.శివాజీ పార్కు, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియాల్లో ఈ స్వల్ప రుసుం చెల్లిస్తూ పెద్ద సంఖ్యలో ఈ సౌకర్యాలను ఉపయోగించుకుంటున్నారని.. కానీ ఎవరి నుంచి కూడా అభ్యంతరాలు రాలేదని స్పష్టం చేసింది. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని.. వాకింగ్ ట్యాక్స్ అనే ప్రచారాన్ని నమ్మవద్దని ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం స్పష్టం చేసింది.

# స్మార్ట్ సిటీగా గుంటూరు...

గుంటూరు, ఏప్రిల్ 27, గుంటూరు నగర రూపురేఖలను సమూలంగా మార్చేందుకు నగరపాలక సంస్థ భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. రాజధాని ప్రాంతంలో కీలకమైన నగరంగా ఉన్న గుంటూరును మరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఆరు ప్రధాన మార్గాలను 'మోడల్ కారిడార్లు'గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. సుమారు రూ. 210 కోట్ల అంచనా వ్యయంతో 39.3 కిలోమీటర్ల మేర ఈ రహదారులను ఆధునిక హంగులతో తీర్చిదిద్దనున్నారు.

చుట్టుగుంట సెంటర్ ? గోరంట్ల రోడ్డు: 8 కి.మీ పొడవునా అమరావతి రోడ్డు వరకు విస్తరణ.

మద్రాసు గుంటూరు రోడ్డు: దండిమార్చి విగ్రహం నుండి అంకిరెడ్డిపాలెం వరకు 8 కి.మీ మేర అభివృద్ధి.ఇన్నర్ రింగ్ రోడ్డు: మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి జాతీయ రహదారి అనుసంధానం వరకు 12 కి.మీ.

పొన్నూరు రోడ్డు: బీఆర్ స్టేడియం నుండి బైపాస్ వరకు 4.5 కి.మీ.

గుంటూరు ? హనుమాన్ పాలెం రోడ్డు: చాకలి చెరువు నుండి బైపాస్ వరకు 3.8 కి.మీ.

గుంటూరు వీఐపీ రోడ్డు: వెస్ట్ పోలీస్ స్టేషన్ నుండి బైపాస్ వరకు 3 కి.మీ మేర ఆధునికీకరణ.

ప్రత్యేకంగా వెండింగ్ జోన్లు..

ఈ ప్రాజెక్టులో భాగంగా కేవలం రోడ్ల విస్తరణే కాకుండా.. పాదచారుల కోసం ప్రత్యేక నడక మార్గాలు, సైకిల్ ట్రాకులు, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు స్మార్ట్ బస్ స్టాప్‌లు, ఆధునిక మరుగుదొడ్లు, డివైడర్ల మధ్య పచ్చదనం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఆధునిక బోలార్డ్స్‌ను ఏర్పాటు చేస్తారు. చిరువ్యాపారుల కోసం ప్రత్యేకంగా వెండింగ్ జోన్లను కూడా క్రమబద్ధీకరించనున్నారు. ఈ కారిడార్ల ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా, నగర జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కమిషనర్ మయూర్ అశోక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# గూగుల్ డెటా సెంటర్ పూజకు అంతారెడీ

విశాఖపట్టణం, ఏప్రిల్ 27, ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న ప్రతిష్టాత్మకమైన గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ఈ భారీ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం ఈనెల 28న అత్యంత వైభవంగా జరగనుంది. సుమారు 1.25 లక్షల కోట్ల రూపాయల అసాధారణ పెట్టుబడితో గూగుల్ తన అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ద్వారా ఈ కేంద్రాన్ని నెలకొల్పుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ హాజరుకానున్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ , ఇతర పరిపాలనాపరమైన అనుమతులు దాదాపు పూర్తికావడంతో నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. విశాఖపట్నం జిల్లాలోని అడవివరం, తర్లువాడ , అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి ప్రాంతాల్లో కలిపి మొత్తం 601.4 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. ఈ మూడు ప్రాంతాల్లోని స్థలాలను చదును చేసే పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. పర్యావరణ నిబంధనలకు లోబడి, స్థిరమైన ఇంధన వనరుల వినియోగంతో ఈ గ్రీన్ డేటా సెంటర్‌ను నిర్మించనున్నారు.భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా భావిస్తున్న ఈ ప్రాజెక్టులో అదానీ ఇన్‌ఫ్రా భాగస్వామ్య సంస్థగా వ్యవహరిస్తోంది. ఈ డేటా సెంటర్ కేవలం సమాచార నిల్వకే పరిమితం కాకుండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధనలు, క్లౌడ్ కంప్యూటింగ్ , గ్లోబల్ టెక్ సర్వీసులకు ప్రధాన కేంద్రంగా మారుతుంది. 1 గిగావాట్ సామర్థ్యంతో నిర్మించనున్న ఈ హబ్ ద్వారా ప్రత్యక్షంగా , పరోక్షంగా వేలాది మంది యువతకు సాఫ్ట్‌వేర్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.విశాఖపట్నం కేంద్రంగా రాబోతున్న ఈ ఏఐ హబ్ ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చేస్తుందని ఐటీ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ప్రాజెక్టును జూలై 2028 నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్నది గూగుల్ లక్ష్యం. దీని వల్ల ఏపీకి మరిన్ని అంతర్జాతీయ టెక్ కంపెనీలు తరలివచ్చే అవకాశం ఏర్పడటమే కాకుండా, రాష్ట్రాన్ని ఏఐ రాజధానిగా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పం వేగంగా కార్యరూపం దాల్చుతోంది.

# విజయసాయిరెడ్డి వ్యూహం ఏమిటీ



విజయవాడ, ఏప్రిల్ 27, నో పాలిటిక్స్..ఓన్లీ అగ్రికల్చర్ అన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి..పొలిటికల్ రీఎంట్రీపై ఔట్ రైట్ స్టేట్ మెంట్ ఇచ్చేశారు. జులై నెలలో మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తానని ప్రకటించారు. ఏపీ పాలిటిక్స్‌లో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించాల్సిన అవసరం ఉందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. విజయసాయిరెడ్డి చేసిన ప్రకటన రాజకీయంగా ఆసక్తి పెంచుతోంది. అయితే ఇన్నాళ్లు వైసీపీ, జగన్ కోసమే సాయిరెడ్డి ఆరాటమంటూ టీడీపీ నేతలు విమర్శించుకుంటూ వచ్చారు. చంద్రబాబు డైరెక్షన్‌లో..బీజేపీ లైన్‌లో సాయిరెడ్డి గేమ్ ఆడుతున్నారంటూ వైసీపీ అటాక్ చేస్తూ వచ్చింది. ఇప్పుడు ఆ ఇద్దరి విమర్శలకు చెక్ పెట్టేలా సాయిరెడ్డి కొత్త పార్టీ ప్రకటన చేసినట్లు అయిందన్న చర్చ జరుగుతోంది. అయితే సాయిరెడ్డి పార్టీ ప్రకటన వెనక అసలేం జరుగుతోంది? ఆయన చెప్తున్నట్లుగా ఏపీలో పొలిటికల్ వాక్యూమ్ ఉందా.? అనేది హాట్ టాపిక్ అవుతోంది.ఏపీలో కూటమి వర్సెస్ వైసీపీ నెక్స్ట్ లెవల్ పొలిటికల్ ఫైట్ నడుస్తోంది. ఇలాంటి టైమ్‌లో ఏపీలో పొలిటికల్ వాక్యూమ్ ఉందంటూ..అటు వైసీపీ..ఇటు సీఎం చంద్రబాబు టార్గెట్‌గా సాయిరెడ్డి కామెంట్స్ చేయడం ఆసక్తికరంగా మారింది. ఒకవేళ సొంత కుంపటి పెట్టినా విజయసాయిరెడ్డి పార్టీని నడపగలరా.? ఆయన రాజకీయ లక్ష్యమేంటి.? ఏపీ పాలిటిక్స్‌లో సాయిరెడ్డి టార్గెట్ ఎవరినేది పొలిటికల్ ఇంట్రెస్టింగ్ ఎనాలిసిస్ అయిపోయింది.మరోవైపు సాయిరెడ్డి పార్టీ పెడతానంటూ ప్రకటన చేసిన సందర్భం కూడా సమ్‌థింగ్ డిఫరెంట్. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయన ఇంట్లో సోదాలు చేశారు. ఈడీ రైడ్స్ అయిపోయాక సాయిరెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి పొలిటికల్ రీఎంట్రీపై క్లియర్ కట్ క్లారిటీ ఇవ్వడం వెనుక ఫ్రస్ట్రేషన్ ఉందా అన్న డిస్కషన్ నడుస్తోంది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో విజయసాయిరెడ్డి అప్రూవర్‌గా మారారు. కీలక నిందితులు, వారి వ్యవహారాలన్నింటిపై సాయిరెడ్డే సిట్, ఈడీ అధికారులకు కీలక సమాచారం ఇచ్చినట్లు బయట టాక్ ఉంది. అయితే ఇక్కడే సాయిరెడ్డి హర్ట్ అయి ఉంటారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.తాను అప్రూవర్‌గా మారి..జగన్ కోటరీని టార్గెట్ చేస్తున్నా..తన ఇంట్లో ఈడీ సోదాలు చేయడం సాయిరెడ్డిలో ఫ్రస్ట్రేషన్‌కు దారి తీయొచ్చన్న టాక్ నడుస్తోంది. ఇందులో భాగంగానే ఈడీ రైడ్స్ అయిపోగానే పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేసి ఉంటారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ సారి అటు వైసీపీకి, ఇటు చంద్రబాబు సరిసమానంగా ఇచ్చిపడేశారాయన. ఏపీలో వైసీపీ పని అయిపోయిదన్న సాయిరెడ్డి..టీడీపీకి ప్రజలు మళ్లీ అవకాశం ఇవ్వరంటున్నారు. ఇంకోవైపు చంద్రబాబు అవినీతి అంటూనే..ఏపీలో పొలిటికల్ వాక్యూమ్ ఉంది..తాను పార్టీ పెడతానంటున్నారు. ఇంతకు విజయసాయిరెడ్డి కాన్ఫిడెన్స్ ఏంటి? ఆయన పార్టీ పెట్టడం పక్కానా? రాజకీయ పార్టీ పెట్టి నెట్టుకురాగలరా? అనేది కాలమే నిర్ణయించాలి.

# రంగారెడ్డి జిల్లాలో ఇంధన కొరత

రంగారెడ్డి రాజేంద్రనగర్, శంషాబాద్ గండిపెట్,పలు ప్రాంతాలలో పెట్రోల్ కష్టాలు ప్రజలను వేధిస్తున్నాయి. ఎక్కడ చూసిన పెట్రోల్ బంకుల్లో నోస్టార్ బోర్డులు కనిపించడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు ఎదురవుతుంది . గత రాత్రి నుండి పెట్రోల్ బంకులలో పెట్రోల్ లేకపోవడంతో బంకులను మూసివేశారు . దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొన్ని బంకులలో పెట్రోల్ అందుబాటులో ఉండడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకుల వద్ద బారులు తిరుతున్నారు

# గోదావరి జిల్లాల్లో డీజిల్ కొరత...

కాకినాడ, ఏప్రిల్ 27,హర్మూజ్ జలసంధిలో ఇరాన్, అమెరికా దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఏపీలోనూ డీజిల్ సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. రోజురోజుకు ఆ దేశాల మధ్య పెరుగుతోన్న ఉద్రిక్తత ఏక్షణాన ఆయిల్ సంక్షోభం తలెత్తుతుందోనన్న భయం అన్ని రంగాల్లోనూ కనిపిస్తోంది. ఆయిల్ డీలర్లు ముందస్తుగా చెల్లింపులు చేస్తేనే బంకులకు డీజిల్, పెట్రోల్ సరఫరా చేస్తామన్న నిర్ణయంతో అటు ఆయిల్ సరఫరా దారులు, బంకుల యజమానుల మధ్య తలెత్తిన ఆర్థిక లావాదేవీల సమస్యలతో చాలా బంకుల్లో డీజిల్, పెట్రోల్ సరఫరా కానీ పరిస్థితి కనిపిస్తోంది. గత రెండు మూడు రోజులుగా ఉభయ గోదావరి జిల్లాల్లో చాలా బంకుల్లో డీజిల్ నిల్ అనే బోర్డులే దర్శనం ఇచ్చాయి.. ఇది ఒకింత ఆందోళన కలిగించే అంశంగా పరిణమించి ప్రజల్లో పానిక్ పరిస్థితిలోకి నెట్టింది. డీజిల్ కొరత వస్తోందన్న ఆందోళనల నేపథ్యంలో డీజిల్ విక్రయాలు జరుపుతోన్న బంకుల వద్ద డబ్బాలు పట్టుకుని బారులు తీరారు. భారీ వాహనాలు, లారీలు, టిప్పర్లు, కళాశాల బస్సులు కూడా బంకులకు వరుస కట్టాయి. మరో పక్క డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరుగుతాయన్న ప్రచారం నేపథ్యంలో కొందరు డీలర్ల కావాలనే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.ఇదిలా ఉంటే రైతులు అవసరానికి మంచి డబ్బాల్లోనూ, ట్యాంకుల్లోనూ నింపి మరీ డీజిల్ ను కొనుగోళ్లు చేస్తున్నారు. ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతోన్న వాహనాలు, సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారంతో అధికారులు స్పందించారు.. డీజిల్ కొరత ప్రస్తుతం లేదని, ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇస్తున్నారు.డీజిల్ కొరత ప్రభావం వ్యవసాయ, ఆక్వా, రవాణా రంగాలపై తీవ్రంగా ప్రభావం పడుతుందంటున్నారు. ఇప్పటికే చాలా బంకుల్లో డీజిల్ లభ్యత లేకపోవడంతో డీజిల్‌తో నడిచే వాహనాలు నిలిపివేసే పరిస్థితి పలు చోట్ల కనిపిస్తోంది. ఇదిలా ఉంటే ఉభయ గోదావరి జిల్లాలో రబీ కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. 95 శాతం కోతలన్నీ వరికోత యంత్రాల ద్వారానే జరుగుతుండగా డీజిల్ కొరత ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్రంగా పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క పది రోజులపాటు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రైతులు వరి కోతలను మరింత స్పీడ్ పెంచారు. ఉభయ గోదావరి జిల్లాకు ఆయువుపట్టు అయిన ఆక్వారంగం కూడా డీజిల్ కొరత గనుక జరిగితే తీవ్ర సంక్షోభం ఎదుర్కోవాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు. వేసవి కాలం కావడంతో విద్యుత్తు కోతలు తీవ్రంగా ఉంటాయని, జనరేటర్లకు డీజిల్ వినియోగం భారీగా అవసరం ఉన్న నేపథ్యంలో ఇబ్బందులు తప్పవన్న ఆలోచనతో చెరువుల వద్ద డీజిల్ నిల్వలు ఉండేలా చూసుకుంటున్నారు. బంకుల వద్ద లారీలు, కళాశాల బస్సులు క్యూ కడుతుంటే డీజిల్‌తో నడిచే కార్లు, ఇతర వాహనాల డిక్కీల్లో అదనంగా డబ్బాలు తెచ్చుకుని మరీ డీజిల్ పట్టించుకుంటున్నారు. కొంత మంది ఆక్వా రైతులు 200 లీటర్లు సామర్థ్యం ఉన్న డబ్బాల్లో డీజిల్ పట్టించి ట్రాక్టర్లపై తరలించుకుపోతున్నారు.పెట్రోల్, డీజిల్ సరఫరా విషయంలో బంకుల యజమానులు ఆయిల్ డీలర్లకు ముందస్తుగానే చెల్లింపులు చేయాలన్న నిభందనల కొన్ని రోజులుగా అమలు చేస్తున్నారు. దీంతో కొన్ని బంకుల యజమానులు చెల్లింపులు ఆలస్యంగా చేయడం, కొన్ని బంకుల యజమానులు అసలు ముందస్తు డిపాజిట్‌లు చేయకపోవడం వల్ల చాలా బంకుల వద్ద డీజిల్ నిల్ బోర్డులు ఎక్కవగా కనిపిస్తున్నాయంటున్నారు. బంకుల వద్ద మాత్రం డీజిల్ నిల్ అనే బోర్డులు కనిపిస్తుండడంతో సామాన్య ప్రజలు, వాహన దారులు మాత్రం డీజిల్ కొరత వస్తుందన్న అనుమానంతో అవసరం లేకపోయినా అవసరానికి మించి కొనుగోళ్లు చేయడంతో గత మూడు రోజులుగా తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలో పలు బంకుల్లో డీజిల్ నిల్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి.ఆయిల్ బంకుల వద్ద తలెత్తుతోన్న ప్యానిక్ పరిస్థితులకు ప్రధాన కారణం కొన్ని రోజుల పాటు డీజిల్ దొరకదన్న ప్రచారమే కారణంగా కనిపిస్తోంది. దీని వల్ల డీజిల్ అవసరానికి మంచి కొనుగోళ్లకు వాహన దారులు ఎగబడుతున్నారు. పెట్రోల్ విషయంలో అయితే పెట్రోల్ తో నడిచే ద్విచక్రవాహనాలు, లైట్ మోటారు వెహికల్ తమ అవసరానికి మించి కొనుగోళ్లు చేసినా ఈ పెట్రోల్ కొరత ప్రభావం కేవలం రెండు మూడు రోజులు మాత్రమే కనిపిస్తుందని, ఎందుకంటే వారు నింపిన పెట్రోల్ వినియోగించుకున్నాకే మళ్లీ బంకుల వద్దకు వస్తారని, అయితే డీజిల్ విషయంలో మాత్రం భిన్నంగా ఉంటుందంటున్నారు. రవాణా రంగంలో భారీ వాహనాలకు ఎక్కువగా డీజిల్ అవసరం, వ్యవసాయ, ఆక్వా రంగానికి భారీగా వినియోగం ఉండడం వల్ల డీజిల్ కొరత ప్రభావం ఆయా రంగాలపై తీవ్రంగా పడుంతుంటని ఆందోళన వ్యక్తం అవుతుంది.డీజిల్ అవసరాలకు సరిపడా డీజిల్ నిల్వలున్నాయని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. డీజిల్ సరఫరాపై నెలకొన్న ఆందోళనలను నివృత్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక కలెక్టరేట్‌లో ఆయిల్ కంపెనీల ప్రతినిధులు మరియు జిల్లా పెట్రోల్ బంక్ డీలర్ల అసోసియేషన్ తో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి పలు ఆదేశాలు సూచనలు చేశారు.

ప్రస్తుతం వరి కోతల సీజన్ మరియు ఆక్వా రంగం అవసరాల దృష్ట్యా డీజిల్ కొరత అనే మాట వినపడకుండా డిమాండ్ సప్లైలు పాటిం చాలని ఆదేశించారు. ఎవరైనా డీలర్లు ఉద్దేశ పూర్వకంగా నిల్వలను దాచినా లేదా కృత్రిమ కొరతను సృష్టించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దనీ హెచ్చ రించారు.చమురు నిల్వలు నిండు కుంటాయనే భయంతో బంకుల వద్ద భారీగా క్యూ కట్టవద్దని వాహనదారులు తమకు అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగో లు చేయాలన్నారు. పుకార్లను వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబ డతాయ న్నారు అంతర్జా తీయ ఉద్రిక్తతల సమయంలో చమురు సరఫరా లు నిలిచిపోతాయనే ప్రచారం లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ఆయిల్ కంపెనీ వద్ద సరిపడా నిల్వలు అందు బాటులో ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని తెలిపారు.

## ఫ్యాబ్రిక్ షెడ్లో మంటలు సమయానికి స్పందించిన ఫైర్ సిబ్బంది

మేడ్చల్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాయత్రి నగర్లో గల సాయి సత్య ఫ్యాబ్రిక్ షెడ్లో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు ఒక్కసారిగా చెలరేగి షెడ్డు కమ్మేశాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, ఒక ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తప్పింది. దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన బోర్ వెల్ బండి

మేదక్ నర్సాపూర్ పట్టణంలో ఆర్టీసీ బస్సును బోర్ వెల్ వాహనం ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. సంగారెడ్డి నుండి గజ్వేల్ వైపు వెళ్తున్న బస్సు నర్సాపూర్ బస్టాండ్లోకి ప్రవేశిస్తుండగా, హైదరాబాద్ నుండి వస్తున్న బోర్ వెల్ వాహనం బస్సు పక్క భాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం నర్సాపూర్ ఏరియా దవాఖానకు తరలించారు.

# కొత్త పార్టీకి స్పేస్ ఉందా...

హైదరాబాద్, ఏప్రిల్ 27, టీఆర్ఎస్ మాజీ నేత, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ ముద్దుల కూతురు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెట్టారు. ముందుగా చెప్పినట్లే టీఆర్ఎస్(తెలంగాణ రాష్ట్ర సేన) పేరుతో పార్టీ ప్రకటించారు. మునీరాబాద్‌లో నిర్వహించిన సభలో పార్టీ పేరు జెండా, ఎజెండా ప్రకటించారు. ఇదే వేదికగా శ్రీకృష్ణుడి భగవద్గీత ప్రేరణతో 'పొలిటికల్ పాంచజన్యం' పేరుతో ఐదు ముఖ్య హామీలను ప్రకటించారు.పాంచజన్యంలో తొలి హామీగా కవిత అందరికీ ఉచిత విద్యను ప్రకటించారు. ప్రభుత్వ?ప్రైవేటు వ్యవస్థలతో సంబంధం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అందరికీ ఉచిత విద్య అందిస్తామని ప్రకటించారు. ఇది తల్లిదండ్రుల భారాన్ని తగ్గించి, విద్యా ప్రవేశాన్ని సమానత్వంగా చేస్తుంది.ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నాయి. అయితే కొన్ని వ్యాధులకే ఇది వర్తిస్తుంది. దీంతో వైద్యం ఈ రోజుల్లో భారంగా మారిన నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకునేలా అందరికీ, అన్ని వ్యాధులకు ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించారు. ఏ ఆసుపత్రిలోనైనా, ఎంతటి ఖరీదైన చికిత్స అయినా ఉచితంగా అందేలా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇది ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్న పేదలకు గొప్ప ఆశాకిరణం.అనేక ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి సాయం ఇస్తున్నాయి. కేంద్రం కూడా పీఎం కిసాన్ పేరుతో ఆర్థికసాయం చేస్తుంది. అయితే కవిత ఇలా పెట్టుబడి సాయం ప్రనకటించకుండా కుల వృత్తులను కాపాడతామని, రైతుని రాజుగా మార్చుతామని హామీ ఇచ్చారు. వ్యవసాయ సంస్కరణలు, మద్దతు ధరలు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇక యువతను ఆకట్టుకునేలా ఉపాధికి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేలా ఎలాంటి గ్యారంటీ లేకుండా ప్రభుత్వంమే గ్యారంటీగా ఉండి రుణాలు ఇస్తామని తెలిపారు. ఇక ఉద్యోగాలు చేయడానికి ఒకే నోటిఫికేషన్‌తో ఏడాదిలో 4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు.ఇక చివరి హామీగా సామాజిక న్యాయాన్ని ప్రకటించారు. అందరికీ సమన్యాం చేయడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. చట్టసభల్లో మహిళలకు 50% సీట్లు, ఎస్సీ/ఎస్టీ/బీసీలతోపాటు అగ్రవర్ణ పేదలకు న్యాయం. ఇది సామాజిక సమతుల్యతను పెంచుతూ, అందరినీ కవర్ చేసే ప్రయత్నం చేశారు.తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలిగా కవిత పార్టీ ఆవిర్భావ సభలో తనను తాను అమ్మగా ప్రమోషన్ చేసుకున్నారు. ప్రతీ హామీ ముందు అమ్మగా తనకు తెలుసు.. బిడ్డల బాధ తల్లికి తెలుసు అంటూ పదే పదే మాట్లాడారు. తద్వారా తెలంగాణలో ఇకపై తనను కవితక్కగా కాకుండా కవితమ్మగా పిలిచేలా ప్రమోట్ చేసుకున్నారు. అమ్మతనంతో పనిచేస్తానని తెలిపారు.పాంచజన్యం ఎజెండా విద్య, ఆరోగ్యం, రైతులు, యువత, సామాజిక న్యాయం అంశాలపై దృష్టి సార్వత్రికంగా ఆకట్టుకునేలా ఉంది. టీఆర్ఎస్ నుంచి విడిపోయిన కవితకు ఇది బలమైన రీఎంట్రీ స్ట్రాటజీ. అయితే, అమలు సామర్థ్యం, ఆర్థిక మూలాలు, పోటీ పార్టీల సవాళ్లు కీలకం. తెలంగాణ ఓటర్లు ఈ 'గీతా ప్రేరణ'ను ఎలా స్వీకరిస్తారో రాబోయే ఎన్నికల్లో తేలనుంది.

## గురుకుల కళాశాలలో మరో విద్యార్థి ఆత్మహత్య

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామ శివారులో ఉన్న మహాత్మా జ్యోతి రావు పూలే కాలేజీలో రచర్ల కార్తీక్(19) అనే విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి స్వగ్రామం భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి. తన కొడుకు చిన్నప్పటి నుండి హాస్టళ్లలోనే చదువుకున్నాడని ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని మృతుడి తల్లి ఆందోళన వ్యక్తం చేస్తోంది. హాస్టల్లో సీసీటీవీ పనిచేయడంలేదని, తాము వచ్చేసరికే మృతదేహాన్ని పోస్ట్ మార్టంకు పంపించారని, ఆత్మహత్య అని ఎలా నిర్ధారణకు రావాలని మృతుడి కుటుంబసభ్యుల ఆవేదన

# అషురెడ్డి..మహాముదరు

హైదరాబాద్, ఏప్రిల్ 27, హీరోయిన్, బిగ్ బాస్ ఫేం అషు రెడ్డిపై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. పెళ్లి పేరిట తనను మోసం చేసిందంటూ ఓ ఎన్ఆర్ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అషు రెడ్డి, ఆమె కుటుంబ సభ్యులపై చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం... హైదరాబాద్ షేక్ పేట్‌కు చెందిన యెనుముల సత్యనారాయణ కుమారుడు వై వి ధర్మేంద్ర లండన్‌లో సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌గా వర్క్ చేస్తున్నారు. 2018లో భారత్‌కు వచ్చిన టైంలో అతనికి అషు రెడ్డి పరిచయమైంది. అమెరికాలో చదువు పూర్తి చేసి సినిమాల్లో అవకాశాల కోసం హైదరాబాద్ వచ్చినట్లు తెలిపింది. పరిచయమైన కొద్ది రోజుల్లోనే ప్రేమిస్తున్నానని... పెళ్లి చేసుకుంటానని ధర్మేంద్రను నమ్మించి ఆర్థిక అవసరాల కోసం డబ్బులు అడగడం ప్రారంభించింది.బంగారం, కారు, ఆస్తులు కొనుగోలు చేసి తన పేరిట రిజిస్టర్ చేయించుకుంది. ఆ తర్వాత అషు రెడ్డి కుటుంబ సభ్యులు ధర్మేంద్రను కలిసి సంబంధం ఖాయం చేస్తున్నామంటూ పండితుడిని పిలిచి హడావుడి చేశారు. అనంతరం పెళ్లి పేరెత్తితే ముఖం చాటేస్తున్నారని బాధితుడు వెల్లడించారు.

తమను మొత్తం రూ.9.35 కోట్ల మేర మోసం చేశారని బాధితులు ఆరోపించారు. 2025 వరకూ అషు రెడ్డి తన కుమారుడి నుంచి రూ.9.35 కోట్ల విలువైన బంగారం, నగదు, ఫ్లాట్స్, వాహనాలు కొనుగోలు చేయించుకుందని... అదనంగా ఆమె సోదరి కూడా రూ.50 లక్షలు తీసుకున్నట్లు ధర్మేంద్ర తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్‌గా ఫుల్ క్రేజ్ సంపాదించుకున్న అషు రెడ్డి... ఆర్జీవీని ఇంటర్వ్యూ చేసి పాపులర్ అయ్యారు. ఆ తర్వాత బిగ్ బాస్‌తో మరింత మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. కొన్ని సినిమాల్లోనూ నటించారు. తనపై వచ్చిన ఈ ఆరోపణలపై ఆమె ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# 1970 తర్వాత రాజ్యసభలో బీజేపీ మెజార్టీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27, దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 50 ఏళ్ల వరకు దేశాన్ని కాంగ్రెస్ పాలించింది. దీంతో ఆ పార్టీకి లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ ఉండేది అందుకే రాజ్యాంగాన్ని చాలాసార్లు సవరించింది. అయితే 1970 తర్వాత రాజ్యసభలో ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ లేదు. కానీ ఇన్నేళ్ల తర్వాత లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ దిశగా బీజేపీ పావులు కదుపుతోంది. తాజాగా బీజేపీ కొట్టిన దెబ్బకు రెండు పిట్టలు పడ్డాయి.

ఒకటి ఆప్ పార్టీ దెబ్బతినగా, మరోవైపు బీజేపీ రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ దిశగా కదులుతుంది. ఇది 2029 ఎన్నికలకు ముందస్తు రాజకీయ మలుపుగా మారింది.పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్‌కు రాజ్యసభలో పది మంది ఎంపీలు ఉన్నారు. వీరిలో ఏడుగురు ఎంపీలు రెండు రోజుల క్రితం ఆ పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా వారు బీజేపీలో చేరారు. పార్టీ వ్యవస్థాపకులైన రాఘవ్ చద్దా నేతృత్వంలో జరిగింది. చద్దా ఉపనేత పదవి నుంచి తొలగించబడిన తర్వాత రాజీనామా చేసి, మరో ఆరుగురిని కూడా తీసుకెళ్లాడు. ఇది పార్టీ ఫిరాయింపు కాదని పూర్తి విలీనం' అని ప్రకటించారు. ఇప్పుడు ఆప్‌కు ముగ్గురు ఎంపీలు మాత్రమే మిగిలారు. ఇందులో ఇద్దరు పంజాబీలురాజ్యసభలో మొత్తం 245 సీట్లు ఉన్నాయి. 123 సీట్లు ఉంటే సంపూర్ణ మెజారిటీ ఉన్నట్లు బీజేపీకి నవంబర్ నాటికి 113 సీట్లు వస్తాయి. తాజాగా బీజేపీలో చేరిన ఆప్ ఎంపీలు కలుపుకుంటే బీజేపీ బలం 120కి చేరుతుంది. మెజారిటీకి మూడు సీట్లు అవసరం ఉంటుంది. మిత్రపక్షాలతో కలిపి 155 సీట్లు బీజేపీకి ఉంటాయి. విపక్షాలు కేవలం 90 సీట్లకు పరిమితం అవుతాయి. 1970 తర్వాత సొంత బలంతో మెజారిటీ సాధించే ఏకైక పార్టీగా బీజేపీ నిలుస్తుంది.పంజాబ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికల ముందు ఆప్‌కు తాజా పరిణామం పెద్ద దెబ్బ. ఎంపీల విలీనం పార్టీ ఐక్యతను దెబ్బతీసింది. బీజేపీకి లోక్‌సభలో 240 సీట్లతో మెజారిటీ ఉంచుకుంటూ, రాజ్యసభలో కూడా ఆధిపత్యం సాధిస్తోంది. ఇది సంపూర్ణ కూర్పు, మార్పులు, చేర్పుల ద్వారా 2029కు మార్గం సుగమం చేస్తుంది. ఆప్‌లో అసంతృప్తి, కేంద్ర?రాష్ట్ర సంబంధాలు కీలక కారణాలు.బీజేపీ రాజ్యసభ మెజారిటీతో కీలక బిల్లులు సులభంగా ఆమోదం పొందుతాయి. ఆప్ పంజాబ్‌లో బలహీనపడుతుంది. ఇది జాతీయ రాజకీయాల్లో బీజేపీ డామినెన్స్‌ను బలోపేతం చేస్తుంది. ప్రతిపక్షాలకు కొత్త సవాల్‌గా మారుతుంది.

# వంట నూనెల ధరలకు రెక్కలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 27, ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఇప్పటికే తీవ్ర ప్రభావం చూపాయి. ఆయా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగుతుండడంతో ప్రపంచ దేశాల ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం వల్ల గ్లోబల్ సరఫరాలో సమస్యలు ఎదురవుతున్నాయి . యూరప్, ఆసియా దేశాలకు హార్ముజ్ జలసంధి కీలక మార్గంగా ఉండటం వల్ల అక్కడ రవాణా అంతరాయం ఏర్పడితే ఇంధన సరఫరా తీవ్రంగా ప్రభావితం అవుతుంది. దీనివల్ల ఆయిల్ ధరలు పెరగడమే కాకుండా, పరోక్షంగా అనేక నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ప్రభావం పడుతోంది. ఇంతకీ ఏయే వస్తువుల ధరలు పెరుగుతాయంటే?ఇరాన్ ఆధీనంలో ఉన్న హార్మోజ్ జలసంధి విషయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిని ఇరాన్ దేశం మూసివేత లేదా రవాణా పరిమితులు విధించిన విషయం తెలిసిందే. ఇక్కడి నుంచి నౌకలు ప్రయాణించాలంటే టోల్ చెల్లించి రావడంతో ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా కొన్ని దేశాలకు ఇంధన సరఫరా అయ్యే నౌకలపై టోలు ఫీజు వసూలు చేస్తుండడంతో ఆ దేశాలతో సంబంధం ఉన్న భారత్ పై ప్రభావం పడుతోంది. ఇంధణ కొరత కారణంగా ఇండోనేషియా, మలేషియా వంటి దేశాల్లో పామాయిల్ ఉత్పత్తి తగ్గినట్లు పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఈ రెండు దేశాలు ప్రపంచంలోనే అతిపెద్ద పామాయిల్ ఉత్పత్తిదారులు కావడంతో అక్కడ ఉత్పత్తి తగ్గితే అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది.భారతదేశంలో వినియోగించే వంటనూనెల్లో సుమారు 40 శాతం పామాయిల్ వాటా ఉంది. ఇది తక్కువ ధరలో అందుబాటులో ఉండటం వల్ల విస్తృతంగా వినియోగంలో ఉంది. అయితే సరఫరా తగ్గడంతో పామాయిల్ ధరలు పెరిగితే దాని ప్రభావం నేరుగా సామాన్య ప్రజలపై పడుతుంది. వంటనూనెల ధరలు పెరగడం వల్ల గృహ వ్యయాలు గణనీయంగా పెరిగే ప్రమాదం ఉంది.ఇది కేవలం వంటనూనెలకే పరిమితం కాకుండా అనేక ఫుడ్ ఉత్పత్తులపై ప్రభావం చూపనుంది. పామాయిల్‌ను అధికంగా ఉపయోగించే చిప్స్, బేకరీ ఐటమ్స్, ఐస్ క్రీమ్స్, చాక్లెట్లు వంటి ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల ధరలు పెరగనున్నాయి. ఇప్పటికే ద్రవ్యోల్బణం భారంతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు ఇది మరింత భారంగా మారే అవకాశం ఉంది.అదే విధంగా పామాయిల్ ఆధారంగా తయారయ్యే సబ్బులు, కాస్మొటిక్స్ మరియు ఇతర పర్సనల్ కేర్ ఉత్పత్తుల ధరలు కూడా పెరగనున్నాయి. తయారీ ఖర్చులు పెరగడంతో కంపెనీలు ఈ భారాన్ని వినియోగదారులపై మోపే అవకాశముంది. దీంతో రోజువారీ అవసరాల ఖర్చు మరింత పెరిగే పరిస్థితి కనిపిస్తోంది.యుద్ధ ప్రభావం కేవలం ఇంధన రంగానికే పరిమితం కాకుండా, ఆహార, వినియోగ వస్తువులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల వరకు విస్తరిస్తోంది. సరఫరా గొలుసులు సవ్యంగా కొనసాగకపోతే ద్రవ్యోల్బణం మరింత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ దిగుమతులు, నిల్వలు పెంపు వంటి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉంది.

# లవ్ జీహాదీ ప్రమోషన్ వెనుక చాంగూర్ బాబా

లక్నో ఏప్రిల్ 27, (న్యూస్ పల్స్) చాంగూర్ బాబా.. ఆరు నెలల క్రితం ఈ పేరు మార్మోగింది. దేశ వ్యాప్తంగా సంచలనంగా, చర్చనీయాంశంగా మారింది. ఉత్తరప్రదేశ్ బలరాంపూర్‌కు చెందిన చాంగూర్ బాబా లవ్ జిహాద్ కుట్రలో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. విదేశాల నుంచి వందల కోట్ల ఫండింగ్‌తో ఉత్తర భారత్‌లో మత మార్పిడి ఆపరేషన్లు నడిపినట్టు ఆరోపణలు ఉన్నాయి. చివరకు పోలీసులకు పట్టుపడ్డాడు. విచారణ జరుగుతోంది. ఏటీఎఫ్, ఈడీ చార్జిషీట్ దాఖలుకు సిద్ధమవుతున్నాయి.జలావుద్దీన్ అలియాజ్‌గా పుట్టి, 'చాంగూర్ బాబా'గా చెలామణి చేసుకున్నాడు. బలరాంపూర్‌లో మదరసా, ఆశ్రమాలు నడుపుతూ విదేశీ డొనేషన్లు సేకరించాడు. ముఖ్యంగా మధ్యప్రాచ్య దేశాల నుంచి వచ్చిన డబ్బుతో యువతను టార్గెట్ చేసి లవ్ జిహాద్ నెట్‌వర్క్‌ను విస్తరించాడు. హిందూ అమ్మాయిలను లవ్ ట్రాప్‌లలో పడగొట్టి మత మార్పిడి చేయించిన ఘటనలు ఎక్కువగా నమోదయ్యాయి.2025 చివరలో ఉత్తరప్రదేశ్ యాంటీ టెర్రరిస్ట్ టీం తనిఖీల్లో పట్టుపడ్డాడు. ఈడీ కూడా మనీ లాండరింగ్ దర్యాప్తులో విదేశీ ఖాతాలు, ఆస్తులు బయటపడ్డాయి. అయితే ఇటీవల చాంగూర్ బాబా తనపై కేసు కొట్టడానికి స్పెషల్ కోర్టులో పిటిషన్ వేశాడు, కానీ కోర్టు దానిని తిరస్కరించింది. దీంతో యాంటీ టెర్రరిస్ట్ ఫోర్స్, ఈడీ అలర్ట్ అయ్యాయి. చాంగూర్‌బాబాపై 1400 పేజీల చార్జిషీట్ తయారు చేశాయి. ఇందులో 50కి పైగా సాక్ష్యాలు, 200+ వీడియోలు, ఫైనాన్షియల్ ట్రాకింగ్ ఉన్నాయి.చార్జ్‌షీట్ అన్‌లాఫుల్ అక్టివిటీస్ ప్రివెన్షన్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద ఫైల్ చేయబడింది. విదేశీ ఫండింగ్‌తో మత మార్పిడి, టెర్రర్ లింకేజ్‌లు నిరూపితమైతే జీవిత ఖైదు ఖాయం. ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా పరిగణించబడుతోంది. యూపీ ప్రభుత్వం ఇలాంటి కేసుల్లో గట్టి వైఖరి పట్టుకుంటోందిఇది రాజకీయంగా కూడా ప్రభావం చూపుతుంది.ఈ కేసు హిందూ సమాజంలో చాంగూర్ బాబా పేరును శాశ్వతంగా గుర్తించేలా చేసింది. ఉత్తర భారత్‌లో మత మార్పిడి కుట్రలపై అవగాహన పెరిగింది. ప్రభుత్వ యాగాలు విజయవంతమైతే, ఇలాంటి అంతర్జాతీయ నెట్‌వర్కులు బలహీనపడతాయి. భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు, ఆస్తుల జప్తు జరగవచ్చు.

# కేసీఆర్ ఫీల్డ్ ప్లాన్



హైదరాబాద్, ఏప్రిల్ 27, అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. ఇక స్పీడ్ పెంచాల్సిందే. ఇటు అధికార కాంగ్రెస్‌ను..ఇటు కవిత పార్టీని టార్గెట్ చేస్తూ దూకుడు పెంచాల్సిందేనని డిసైడ్ అయిందట గులాబీ పార్టీ. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని గులాబీ బాస్ డిసైడ్ చేశారట. కేసీఆర్ కీలక నిర్ణయాలు ప్రకటించబోతున్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ పేరును టీఆర్ఎస్‌గా మార్చాలన్న డిమాండ్ నేపథ్యంలో ఊహించని మార్పులు ఉండొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక పోరుబాటే అంటోంది బీఆర్ఎస్. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తుండటంతో..ఇంక స్పీడును పెంచేందుకు సమూల మార్పులకు సిద్ధమవుతోంది. పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకానున్న ఈ మీటింగ్ చాలా కీలకమైందిగా చెబుతున్నారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిగ్ డెసిషన్స్ తీసుకోబోతున్నారన్న టాక్ నడుస్తోంది.పార్టీ పేరు టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిన తర్వాత పార్టీ సంస్థాగత నిర్మాణంపై అధినేత కేసీఆర్ పూర్తిగా దృష్టి పెట్టలేదు. చాలా కాలంగా పార్టీ కమిటీల ఏర్పాటు పూర్తిస్థాయిలో జరగలేదు. 2022లో ప్రాంతీయ పార్టీ నుంచి జాతీయ పార్టీగా మార్చిన కేసీఆర్ వెంటనే అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు ఎలక్షన్స్ బిజీలో ఉండిపోయారు. దీంతో కమిటీల నియామకం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పుడు ఎన్నికలకు ఇంకా రెండేళ్ల టైమ్ మాత్రమే ఉండటంతో..పార్టీ బలోపేతంపై కేసీఆర్ సీరియస్ ఫోకస్ చేసినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం పార్టీకి జిల్లా అధ్యక్షులతో పాటు రాష్ట్ర స్థాయిలో కొంత మంది ప్రధాన కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. దీంతో కొత్త కమిటీల నియామకం తప్పనిసరని భావిస్తున్నారట. రెండు మూడు నెలల్లో కచ్చితంగా కమిటీలన్నీ నియమించాలన్న ప్లానింగ్‌లో ఉన్నారట. సభ్యత్వ నమోదు తర్వాత పూర్తిస్థాయిలో కమిటీల ఏర్పాటుపై ఫోకస్ చేస్తారట.ఇక పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చిన తర్వాత వరుసగా అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలవడంతో..నెగెటివ్ సెంటిమెంట్‌గా ఫీల్ అవుతున్నారట. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిన తర్వాతే పార్టీ అధికారం కోల్పోయిందని, నేతల చుట్టూ కేసులు విచారణలు అంటూ కష్టాలు మొదలయ్యాయనే చర్చ పార్టీలో ఉంది. ఈ నేపథ్యంలో పార్టీ పేరును మళ్లీ బీఆర్ఎస్ నుంచి టీఆర్ఎస్‌గా మార్చాలన్న డిమాండ్ పెరుగుతూ వస్తోంది. దీంతో పార్టీ పేరు మార్పుపై బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చించినట్లు తెలుస్తోంది. పార్టీ కీలక సమావేశంలో పార్టీ పేరు మార్పుపై కేసీఆర్ కీలక ప్రకటన చేసే అవకాశం ఉందంటున్నారు.ఇక కవిత పార్టీ ఏర్పాటు..టీఆర్ఎస్ పేరు..ఈ అంశాలపై కేసీఆర్ రియాక్ట్ అవుతారా లేదా అన్నది కూడా ఇంట్రెస్టింగ్‌గా మారింది. కవిత నేరుగా కేసీఆర్‌నే టార్గెట్ చేయడంతో..క్యాడర్, లీడర్లలో కాన్ఫిడెన్స్ నింపేందుకు గులాబీ బాస్ స్పందిస్తారా? ఎప్పటిలాగే లైట్ తీసుకుంటారా అనేది చూడాలి.

# సర్కార్ కంట్రోల్ లోకి మెట్రో...



హైదరాబాద్, ఏప్రిల్ 27,హైదరాబాద్ మెట్రో రైల్ పై తెలంగాణ ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంది. ఎల్ అండ్ టీ 100శాతం ఈక్విటీ వాటాలను స్వాధీనం చేసుకుంది. ఈ నెల 30 నాటికి 15వేల కోట్ల డీల్ పూర్తి చేయాలని నిర్ణయించింది. దీంతో మెట్రో ఇక సర్కార్ పరిధిలోకి వచ్చింది. నగరవాసులు ప్రధాన రవాణ వ్యవస్థ అయిన హైదరాబాద్ మెట్రోపై ఇక పూర్తి అధికారాలు సర్కార్ కే చెందనున్నాయి. మెట్రో నిర్వహణ, యాజమాన్య బదిలీ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం కొత్త బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మెట్రో భవిష్యత్ ప్రణాళికలు, విస్తరణ, నిర్వహణ బాధ్యతలను ఈ కొత్త బోర్డు పర్యవేక్షించనుంది. ఇందుకోసం జీవో నెంబర్ 128 విడుదల చేసింది.హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ నూతన ఛైర్మన్ గా సీఎస్ రామకృష్ణరావును ప్రభుత్వం నియమించింది. సర్ఫరాజ్ అహ్మద్ ను ఎండీగా కొనసాగిస్తూ నిర్ణయం తీసుకుంది. డైరెక్టర్లుగా జయేశ్ రంజన్, వికాస్ రాజ్, సందీప్ కుమార్ సుల్తానియా, డీజీపీ శివధర్ రెడ్డి, సర్ఫరాజ్ అహ్మద్, అశోక్ రెడ్డి, జితేశ్ వి పాటిల్ ను నియమించింది. మేనేజింగ్ డైరెక్టర్ గా శివేంద్ర ప్రతాప్ ను నియమించింది. మెట్రోను మరింత లాభసాటిగా మార్చడం, రెండో దశ విస్తరణ పనులను వేగవంతం చేయడంపై కొత్త బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు దృష్టి సారించనున్నారు. మెట్రో నిర్వహణలో ఎల్ అండ్ టీ సంస్థ ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లు, రాయితీలకు సంబంధించిన వివాదాలకు ఈ నిర్ణయంతో తెరపడనుంది.ఈక్విటీ బదిలీ ద్వారా మెట్రోపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ లభించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఎల్ అండ్ టీకి సంబంధించిన 15వేల కోట్ల రూపాయల వాటాను కొనుగోలు చేసేందుకు సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ఐఎఫ్ఆర్ సీ నుంచి 13వేల 615 కోట్ల రూపాయలను ప్రభుత్వం రుణంగా తీసుకోనుంది. ఈ మొత్తాన్ని 20 ఏళ్ల కాల పరిమితిలో తిరిగి చెల్లించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం పని చేస్తున్న పలువురు ఉద్యోగులను ఏడాది పాటు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ట్రో పగ్గాలను చేతుల్లోకి తీసుకున్నందున, పాలనా పరమైన సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ మెట్రో బోర్డును కొత్తగా పునర్వ్యవస్థీకరిస్తూ కీలక అధికారులను నియమించింది. మెట్రో బోర్డు ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును ప్రభుత్వం నియమించింది. ఇన్నాళ్లూ ప్రైవేట్ యాజమాన్యం పర్యవేక్షణలో ఉన్న బోర్డు, ఇప్పుడు సీనియర్ ఐఏఎస్ అధికారుల కనుసన్నల్లో పనిచేయనుంది. బోర్డు డైరెక్టర్లుగా రాష్ట్రానికి చెందిన అత్యున్నత స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఐటీ , పరిశ్రమల శాఖ కార్యదర్శి జయేష్ రంజన్, వికాస్ రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిలను బోర్డు సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారిని బోర్డులోకి తీసుకోవడం ద్వారా మెట్రో భద్రత , శాంతిభద్రతల పరంగా కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.ప్రభుత్వ ఈ నిర్ణయం వల్ల మెట్రో చార్జీల నియంత్రణ, రాయితీలు, భవిష్యత్తు పొడిగింపు పనుల్లో వేగం పెరిగే అవకాశం ఉంది. ఎల్ అండ్ టీ సంస్థ మెట్రో కార్యకలాపాల నుంచి తప్పుకోవాలని భావిస్తున్న తరుణంలో, ప్రభుత్వం నేరుగా రంగంలోకి దిగి ప్రాజెక్టును హస్తగతం చేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిణామంతో గ్రేటర్ హైదరాబాద్ వాసులకు మరింత మెరుగైన రవాణా సేవలు అందుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# విద్యాధికారిపై చర్యలు తీసుకోండి
# తక్షణమే సస్పెండ్ చేయాలి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** సిల్వర్ గ్రామ యువకులు, ప్రభుత్వ పాఠశాలకు మంజూరైన, నిధులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, దుర్వినియోగం చేస్తున్నాడని, ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, సోమవారం ప్రజావాణిలో, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు, సిల్వర్ గ్రామ యువకులు, ఫిర్యాదు చేశారు, అల్లాదుర్గం మండలం చిల్వర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిధులు మంజూరు కాగా, ఆ నిధులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారిగా వ్యవహరిస్తున్న లక్ష్మణ్, పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. బాలికల ఆత్మ రక్షణ కొరకు కరాటే శిక్షణ, నిర్వహించేందుకు ఓ మాస్టర్ ని నియమించి, శిక్షణను ఇవ్వాల్సి ఉండగా, విద్యార్థులకు ఎలాంటి శిక్షణ నిర్వహించలేదన్నారు. ఈ విషయంపై గ్రామ యువకులు ప్రశ్నించగా నేనేప్రధానోపాధ్యాయులని,మండల విద్యాధికారిని, మీరు ఏం చేసుకుంటారో చేసుకోండిఅంటూదురుసుగా,ప్రవర్తించినట్లు వారు అన్నారు. దుర్వినియోగం చేసిన నిధులపై తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నిజ నిజాలను వెలికి తీయాలనిజిల్లాఅధికారులను, కోరారు.గతంలో మండల స్థాయి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన స్పందన కరువైందని, అందుకే నేరుగా జిల్లా కలెక్టర్ కె ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్లతోనే జడ్పిటిసి - ఎంపిటిసి ఎన్నికలు జరపాలి.

### ముఖ్యమంత్రి బీసీ వ్యతిరేక మార్చుకోవాలి. రాజ్యసభ సభ్యులు అద్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య,



హైద్రాబాద్ ఏప్రిల్ 27 త్వరలో జడ్పిటిసి/ఎంపిటిసి ఎన్నికలు జరపడానికి పాత పద్దతిలో చర్యలు తీసుకోవాలని సన్నాహాలు చర్చలు చేపట్టాలని కొందరు క్యాబినెట్ మంత్రులు/కలెక్టర్లు, సంబంధిత అధికారులకు రహస్య ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం చేసినట్లు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని

రాజ్యసభ సభ్యులు

అద్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం

జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

గతంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీలకు 17 శాతం రిజర్వేషన్లు తగ్గించి, మున్సిపల్ ఎన్నికలలో 28 శాతం రిజర్వేషన్లు తగ్గించి అమలుచేసి బీసీలకు తీరని ద్రోహం చేశారు. అయినప్పటికీ బీసీలు తిరగబడి గ్రామపంచాయతీలలో 53 శాతం, మున్సిపాలిటీలో 68 శాతం బీసీలు గెలిచి సత్తాచాటారు. అయితే జడ్పిటిసి/ఎంపీటీసీ ఎన్నికలు పూర్తిగా పార్టీ ప్రాదికగా జరుగుతాయి. కావున ఖచ్చితంగా 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కోర్టు "స్టే" తొలగించడానికి చర్చలు తీసుకురావాలని ఈ కేసు గెలిపించడానికి చర్యలు తీసుకోవాలి.

రాజకీయ పార్టీలు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో లేదు. ఏ పార్టీ బీసీల పక్షాన మాట్లాడలేదు.కాంకొందరుబ పార్టీలో కొందరు నాయకులు మహేష్ గౌడ్ తో సహా హనుమంతరావు, పొన్నం ప్రభాకర్ మాత్రమే బీసీల పక్షాన గట్టిగా మాట్లాడుతున్నారన్నారన్నారు. మిగతా నాయకులు ఎవరు కూడా బీసీలకు మద్దతుగా మాట్లాడలేదు. 42 శాతం పెంచకుండా ఎన్నికలకు వెళితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కొందరు నాయకులను, మీడియాను బెదిరించి తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలని చూస్తే ఎన్నో రోజుల నడవదని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి అనేక బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారు. మంత్రివర్గంలో 9మంత్రులు బీసీలు ఉండాలి. కానీ ముగ్గురికి మాత్రమే ఇచ్చి అది కూడా ప్రాదాన్యత లేని శాఖలు ఇచ్చి బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. అలాగే కార్పొరేషన్ ఛైర్మన్ లో, సమాచార శాఖ కమిషనర్లలో బీసీలకు తీరని ద్రోహం చేశారు. కలెక్టర్ పోస్టులలో, డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓ, ఐజీ, గ్రేటర్ పరిధిలో పరిసరాల ప్రాదాన్యత గల పోస్టులను బీసీలను నియమించలేదు. విద్యార్థుల స్కాలర్ షిప్, ఫీజుల బకాయిలు చెల్లించకుండా, చదువుకోకుండా అడ్డుతగులుతున్నారు. ఉద్యోగ నియమకాలలో రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయడం లేదు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు. చివరకు బీసీ శాఖకు ఒక ఉన్నతాధికారిని బీసీని నియమించ కుండా బీసీ వ్యతిరేక వైఖరికి పెంచుకుంటున్నారు. బీసీ వైఖరికి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# వ్యవసాయం కోసం ఎస్కార్ట్స్ కొత్త ట్రాక్టర్ మోడల్స్ విడుదల




హైదరాబాద్, ఏప్రిల్ 27 : వ్యవసాయ యంత్రాలు, నిర్మాణ పరికరాల రంగంలో అగ్రగామిగా ఉన్న ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ తన పవర్‌ట్రాక్ బ్రాండ్ కింద సరికొత్త డిజిట్రాక్ సిరీస్ ట్రాక్టర్లను మార్కెట్లోకి విడుదల చేస్తున్నట్లు ఎస్కార్ట్స్ కుబోటా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ నందా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అకిరా కాటో, ట్రాక్టర్ బిజినెస్ డివిజన్ చీఫ్ ఆఫీసర్ నీరజ్ మెహ్రా తోకలసి ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగానే ఎస్కోర్ట్స్ కుబోటా డిజిట్రాక్‌ను పూర్తి సిరీస్‌గా విస్తరించి మూడు కొత్త ట్రాక్టర్ మోడళ్లను విడుదల చేసిననట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణతో కంపెనీ తన పాత డిజిట్రాక్ శ్రేణిని కేవలం 2 మోడళ్ల నుండి 5 మోడళ్ల సమగ్ర సిరీస్‌గా విస్తరించిందని పేర్కొన్నారు. ఈ కొత్త ట్రాక్టర్లు 45 నుండి 55 హెచ్.పీ విభాగంలో 4 వీల్ డ్రైవ్ మోడల్‌తో సహా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# కిడ్నీ వ్యాధి బాధితునకు వెస్సో సాయం




భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 27 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సీతారామపురం గ్రామపంచాయతీ, ములకలపల్లి గ్రామం నివాసి తేనెపల్లి ప్రశాంత్ కుమార్(39) వృత్తి రీత్యా కార్పెంటర్. గత మూడు సంవత్సరములు గా తీవ్రమైన అనారోగ్యం కారణంగా, పని చేయలేక, కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది.ఆయనకు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి నిర్ధారణ అయింది. ప్రస్తుతం ఆయనకు వారానికి మూడు సార్లు డయాలిసిస్ జరుగుతున్నది. కిడ్నీ అవయవ మార్పిడి కోసం ప్రయత్నిస్తూ, ప్రభుత్వ జీవన్ దాన్ పథకం కింద నమోదు చేసుకున్నారు. ఇప్పటి వరకు చికిత్స కోసం సుమారు రెండు లక్షలు ఖర్చు చేశారు. ప్రస్తుతం ఆదాయం లేకపోవడం తో డయాలిసిస్, మందులు మరియు ఇతర ఖర్చులు భరించడం చాలా కష్టంగా మారింది! ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో, స్థానిక నాయకుల ద్వారా వెస్సో ట్రస్ట్ ను సంప్రదించి, తన చికిత్స కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందించమని కోరారు. స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో ఆయనకు41,500 రూపాయలు అందజేశారు.

## మంగ్లీ చుట్టూనే కథంతా

హైదరాబాద్. ఏప్రిల్ 27, తన గాత్రంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గాయని మంగ్లీ , ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక నేరారోపణల సుడిగుండంలో చిక్కుకున్నారు. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ , మైక్రోఫైనాన్స్ స్కామ్ పేరుతో వందల కోట్ల రూపాయల మోసం జరిగిన వ్యవహారంలో బాధితులు అందరూ ఆమె వైపే వేళ్లు చూపిస్తున్నారు. ఈ వ్యవహారంలో బాధితుల పక్షాన నిలబడిన గిరిజన జేఏసీ నాయకులు నేరుగా మంగ్లీనే అంతా చేసిందంటున్నారు.ఈ భారీ స్కామ్‌లో ప్రధాన నిందితుడు రమావత్ మధుతో కలిసి మంగ్లీ ప్రత్యక్షంగా భాగస్వామి అయ్యారని ప్రధానంగా ఆరోపణలు వస్తున్నాయి. వందల కోట్ల రూపాయల మైక్రోఫైనాన్స్ కుంభకోణంలో అమాయక గిరిజనులను, సామాన్యులను పెట్టుబడుల పేరుతో నమ్మించి మోసం చేశారని, ఇందులో మంగ్లీ పాత్ర కేవలం ప్రచారానికే పరిమితం కాలేదని, ఆమె ప్రమేయం లోతుగా ఉందని ఆరోపిస్తున్నారు. .ఆరోపణలు మొదలైన కొత్తలో మంగ్లీ స్పందించిన తీరు కూడా అనుమానాలకు తావిస్తోంది. స్వయంగా డీజీపీని, కమిషనర్‌ను కలిసి తనకు సంబంధం లేదని ఫిర్యాదు చేయడం గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు ఉందని బాధితులు విమర్శిస్తున్నారు. తన సోదరుడిని ఈ కేసు నుంచి తప్పించేందుకు ఆమె తనకున్న పలుకుబడిని వాడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

# ఏటూరునాగారంలో అడ్వాన్స్ కరాటే ట్రైనింగ్ క్యాంప్

## ప్రతిభావంతుల సన్మానం, ప్రముఖుల హాజరు




ఏటూరునాగారం: ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బు గారి ఆధ్వర్యంలో, ఌఔ=ఌ×ఌ గర్ల్స్ జూనియర్ కాలేజీ, ఏటూరునాగారం వద్ద అడ్వాన్స్ కరాటే ట్రైనింగ్ క్యాంప్‌ను ఏప్రిల్ 25 నుండి 28, 2026 వరకు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో పాటు అడ్వాన్స్ స్థాయి కరాటే నైపుణ్యాలను బోధిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు కుంజ సూర్య గారు హాజరై, విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో జరగబోయే వివిధ క్రీడా పోటీలలో విద్యార్థులు చురుకుగా పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలని సూచించారు.



అదేవిధంగా, సీఎం కప్‌లో పథకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ములుగు జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టినందుకు వారికి ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. అలాగే School Games, National Games లో పాల్గొన్న విద్యార్థులను కూడా అభినందించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వెంకన్న, గుడ్ల దేవేందర్ (జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి), చిటమట రఘు (మండల కాంగ్రెస్ అధ్యక్షులు), ఆర్టిఏ వసంత శ్రీనివాస్ యాదవ్, సుమన్ రెడ్డి (నియోజకవర్గ యూత్ నాయకులు) మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ములుగు జిల్లా కరాటే మాస్టర్స్ అందరూ హాజరయ్యారు.

ఈ శిబిరం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు కరాటే క్రీడలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మెరుగుపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# స్వయం ఉపాధి పొందుతూ.. ఆర్థికంగా ఎదగాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ఆరుగురు మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

రాజన్న సిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ -27 (ప్రజా బలం ప్రతినిధి)జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అందజేసిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకొని.. ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టెక్స్టైల్ పార్కులో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు శిక్షణ కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ అప్పుడు పరిశీలించారు. కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఎన్ని రోజులుగా శిక్షణ పొందుతున్నారు? శిక్షణలో ఏ ఏ మెలుకువలు అందిస్తున్నారు అనే అంశాలపై ఆరా తీశారు. వారిలో నిరుపేదలకు కుట్టు మిషన్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా





జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన రామిడి లక్ష్మి, బత్తిని అశ్విని, పోతూరి లావణ్య, దొరగళ్ల ప్రేమలత, పోతూరి నిర్మల, మంద సుమలతకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కుట్టు మిషన్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. ఇటీవల చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అందించిన శిక్షణలో మెలకువలు వినియోగిస్తూ.. యూనిఫాంలు, ఇతర డ్రెస్సులు, ఆధునిక డిజైన్లతో డ్రెస్సులు కుట్టాలని పేర్కొన్నారు. ఆర్థికంగా రాణించి మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వర్యా మా మొర ఆలకించండి

**రోడ్డుపైన కంకర వేసి బీటీ వేయడం మరిచారా**

**మండల ప్రజల మహిళల ఆగ్రహానికి గురవుతున్న ప్రజా పాలన ప్రభుత్వం**

**ఆ దారి వెంబడి ప్రయాణించాలంటే జంకుతున్న జనం**



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 27 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ నియోజకవర్గం లోని, పలు మండల గ్రామాలలో, వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు, మరి అద్వానంగా తయారయ్యాయి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే స్థానిక మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆగమేఘాల మీద, రోడ్లకు నిధులు కేటాయించి, జెసిబి తో రోడ్లు తవ్వి కంకర వేసి, బీటీ రోడ్డు వేయడం మరిచిపోయారో లేక వేద్దాంలే అని ఊరుకున్నారో, తెలియదు కానీ, నేషనల్ హైవే 161, సంగుపేట ఎక్స్ రోడ్ నుండి యస్,ఇటిక్యాల, ముదిమాణిక్యం , బస్వాపూర్, మీదుగా ముద్దాయి పేట, చౌరస్తా వరకు కంకర వేసి వదిలేశారు, దీంతో ప్రయాణికులు ఈ రోడ్డు వెంబడి ప్రయాణించాలంటే జంకుతున్నారు, ఈ కంకర వేసి రెండు సంవత్సరాలు అవుతున్న, ఇంతవరకు బీటీ రోడ్డు వేయకపోవడంతో, రోడ్డుపై ఉన్నటువంటి కంకర, ఇక్కడ ఉన్నటువంటి కంపెనీ యొక్క భారీ లోడుతో ఉన్న లారీలు, రైస్ మిల్లు లారీలు, శుద్ధ లారీలు, ఇవి ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నాయి, ఈ భారీ వాహనాలు రోడ్డుపై వెళు తుంటే, వాటి వెనుక వచ్చే డస్టుతో ద్విచక్ర వాహనదారులు ఆటో వాళ్ళు,డస్ట్ కళ్ళల్లో పడి, కిందపడి గాయాలపాలై, ఆసుపత్రులకు డబ్బులు వెచ్చించుకుంటున్నారు, ప్రజాబలం పత్రిక ప్రతినిధి , చరవానిలో ఆర్ డ బి అధికారులతో పలుమార్లు మాట్లాడిన, వారు సరైన సమాధానం చెప్పలేక, కాంట్రాక్టర్ మారాడని ఒకసారి, ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని ఒకసారి, ఇలా మాట మారుస్తూ కాలయాపన చేస్తున్నారు,, ముఖ్యంగా పుల్కల్ మండల గ్రామాల మహిళలు, ఈ రోడ్డు విషయమై మంత్రి పైన ప్రభుత్వం పైన తీవ్ర అగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఈ సంగుపేట్ ఎక్స్ రోడ్ నుండి ముద్దాయిపేట్ వరకు వెంటనే బీటీ రోడ్డు వేయాలని, ఇలాగే కాలయాపన చేస్తూ పోతే, మా మహిళల సత్తా ఏమిటో చూపిస్తామని వారు హెచ్చరిస్తున్నారు

# సంగారెడ్డి జిల్లాకు నూతన కలెక్టర్

## నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ప్రతీక్ జైన్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** సంగారెడ్డి జిల్లా నూతనకలెక్టర్ గ ప్రతిక్ జైన్, ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు, సిబ్బంది కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా కలెక్టర్, కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలు అందించే సేవలో పారదర్శకత పాటిస్తానని అన్నారు, జిల్లాలో విధులు నిర్వహించే సిబ్బంది, సమన్వయంతో పని చేయాలని, సూచించారు, శనివారం వరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించిన ,పి,ప్రావీణను, ప్రభుత్వము రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక అధికారిగా నియమించి, బదిలీ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా, పలువురు ఐఏఎస్ అధికారులను , బదిలీ చేస్తూ, ప్రభుత్వం శనివారం రాత్రి, ఉత్తర్వులు జారీ చేసింది,

# అక్రిడేషన్ కార్డుల ధరఖాస్తుకు గడువును పొడిగించండి

## ఖమ్మం కలెక్టర్ కు డబ్ల్యూజేఐ వినతి



**ఖమ్మం జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ఖమ్మం: మొదటి విడత అక్రిడేషన్ కార్డుల ధరఖాస్తుకు విధించిన గడువును పొడిగించాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ టి.ఎస్ దివాకరను కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన్ను కలిసిన యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో-కన్వీనర్ ఎం.ఏ అన్సార్ పాషా, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు ఈ మేరకు ఒక వినతి పత్రం అందజేశారు. ఈ నెల 25లోగా అందిన ధరఖాస్తులనే మొదటి విడత జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశంలో పరిశీలిస్తామని ఖమ్మం డీపీయార్వో కార్యాలయం ప్రకటించిందని తెలిపారు. ఈ ప్రకటన 24వ తేదీ సాయంత్రం గడువుకు 24 గంటల ముందు చేశారని, చాలా మంది జర్నలిస్టులకు మీడియా యాజమాన్యాల నుండి ఇంత వరకు ఒరిజనల్ లెటర్స్ అంద లేదని పేర్కొన్నారు. వాటిని హైదారాబాద్ వెళ్ళి తెచ్చుకొనే సమయం కూడా లేక పలువురు జర్నలిస్టులు తమ దరఖాస్తులను ఇన్ టైంలో ఇవ్వ లేక పోయారని వివరించారు. జర్నలిస్టుల ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని మొదటి విడత అక్రిడేషన్ కార్డుల ధరఖాస్తుకు విధించిన గడువును కనీసం వారం రోజులకు తగ్గకుండా పొడిగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ దివాకరను యూనియన్ ప్రతినిధులు కోరారు. అనంతరం కలెక్టర్ కు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ముద్రించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని అందజేశారు.

# గోమాతకు గౌరవం దక్కాలి -

## ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి



**ప్రజాబలం,ఏప్రిల్ 27 రంగారెడ్డిజిల్లాప్రతినిధి నరేష్** హైందవ సమాజం తల్లిగా భావించే గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, సిద్దిపేట జిల్లా. పీఠాధి పతులు,విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వా మి,బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికా ర్జున స్వామి గోశాల ప్రధాన కార్యదర్శి బోన కుర్తి విఠల్ పేర్కొన్నారు.సోమవా రం గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ పిలుపు మేరకు బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డికి గోమాతలతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో గో మాతను రక్షించేందుకు గోవధ నిషేధం చట్టం ఉన్నప్పటికీ ఎక్కడ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్బంధంగా గోవధ నిషేధం చట్టాన్ని అమలు చేయాలన్నారు.అంతేకాకుండా గోమాతకు ప్రత్యేక గౌరవాన్ని కల్పించాల న్నారు. దేశమంతటా గో సేవ సక్రమంగా సమానంగా జరిగేలా చూడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యా లయాల్లో ఆవు పేడ గోమూత్రం ప్రాముఖ్యతను వ్యవసా యఇతర ఉపయోగాలలో పెరిగేలా పరి శోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నా రు.వ్య వసాయంలో రసా యన ఎరు వులు నిరోధిస్తూ గో ఆధారిత వ్యవసా యం చేసేలా రైతులను ప్రోత్స హించాల న్నారు.అన్ని రాష్ట్రాల్లో గోశాలలకి ప్రత్యే కంగా నిధులు కేటాయిం చాలని డిమాం డ్ చేశారు.గోవుల కోసం ప్రభుత్వం పశు గ్రాసాలను పెంచాలన్నారు.ప్రతి గ్రామం లో గోశాల ఏర్పాటు చేయాల్సిన అవ సరం ఉందన్నారు. గుహతులకు పా ల్పడే వారికి,గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారికి జీవిత ఖైదు వంటి కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నా రు.గోశా లలకు స్థానిక పరిశ్రమల నుండి సిఎస్ఆ ర్ నిధులు కేటాయించేలా చర్య లు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి హైదరాబాద్ పశ్చిమ జిల్లా యువ ప్రబారి పుట్ట విన య్ గౌడ్,బీరంగూడ గోశాల రాజస్థానీ గేర్ మండలి సభ్యులు దీపక్,పరమేశ్వ ర్, బచనారాం,ఓం ప్రకాష్,రాకేష్,లక్ష్మ ణ్, చేతన్, కైలాస్ మీనా,ముఖేష్ పూ రి,గోకుల్ సింగ్,రామావుతార్,శుక్లా లాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సురక్షిత బాల్యమే

## రేపటి సురక్షిత తెలంగాణ నిర్మాణానికి పునాది.

### డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలి.

### జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ.






**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 27 ములుగు** సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము - ములుగు ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి ఈ పి ప్రేమలత గారి అధ్యక్షతన బాలల భద్రత మరియు డ్రగ్స్ రహిత తెలంగాణా వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా స్పాన్సర్షిప్ లబ్ధిదారులైన చిన్నారులు మరియు సీసీఐ పిల్లలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీ జిఎస మహేందర్ జీ ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, సంరక్షకులతో మాట్లాడి వారి స్థితిగతులు తెలుసుకున్నారు.

సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ జిల్లా లో బాలల హక్కుల పరిరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని, ముఖ్యంగా బాల్య వివాహాలను జరిపించినా, బాలల హక్కుల పరిరక్షణలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

నేటి సురక్షిత బాల్యమే - రేపటి సురక్షిత తెలంగాణ నిర్మాణానికి పునాది అని అన్నారు. అలాగే డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలి పిలుపునిచ్చారు.

మన శాఖ ద్వారా లబ్ది పొందుతున్న లబ్ధిదారుల సంక్షేమమే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు.

తదనంతరం అదనపు కలెక్టర్ శ్రీ సంపత్ రావు మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ అనేవి చిన్నారుల ఉన్నతిని నిరోధిస్తాయి కావున, సమాజం లో అందరూ వీటి నిర్మూలన కొరకు బాధ్యత గా పాటుపడాలని సూచించారు.

జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి ఈ పి ప్రేమలత గారు మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ద్వారా స్పాన్సర్షిప్ లబ్ధిదారులైన చిన్నారుల విద్యా, ఆరోగ్య మరియు కుటుంబ స్థితిగతులపై ప్రత్యేకంగా ఫాలో అప్ చేస్తూ వారి ఎదుగుదలకోసం కృషిచేయడం జరుగుతుందని, అవసరం మేరకు వారిని రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ మధ్యే ఈ చిన్నారులందరికీ వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా బాల సదనంలోని చిన్నారులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి విద్య మరియు ఆరోగ్య స్థితిగతులపై కూడా వివరించడం జరిగింది. అలాగే వారు మాట్లాడుతూ

బాల్యం అమూల్యం అని, బాలల హక్కుల పరిరక్షణ మన అందరి బాధ్యత అని అన్నారు. నేటి బాలలను మరియు వారి హక్కులను మనం పరిరక్షిస్తేనే రేపటి సమాజాన్ని ఉన్నతంగా నిర్మించగలం అని అన్నారు. ఇట్టి విషయాలపై అవగాహన కోసమే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.

ములుగు డి.ఎస్.పి శ్రీ రవీందర్ మాట్లాడుతూ డ్రగ్స్ అనేవి మనిషిని మృగంలా మార్చే ఉత్ప్రేరకాలు అని అన్నారు. డ్రగ్స్ తీసుకున్న వ్యక్తుల ప్రవర్తన సాధారణ వ్యక్తులకంటే అత్యంత భిన్నంగా ఉంటుందని అన్నారు. డ్రగ్స్ కి బానిసలుగా మారిన వారిలో యువతరం, మైనర్ పిల్లలు ఉండటం చాలా బాధాకరం అని అన్నారు. నేటి యువత ఆరోగ్యకరమైన జీవితం మన హక్కుగా, ఆరోగ్యవంతమైన సమాజం మా బాధ్యత గా భావించి ఉన్నతంగా ఆలోచిస్తేనే డ్రగ్స్ రహితంగా మన సమాజాన్ని తీర్చి దిద్దడం సాధ్యపడుతుందని తెలిపారు.

అనంతరం డి ఆర్ డి ఏ పిడి కె చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో ముఖ్యం బాల్య వివాహాల నిర్మూలనలో డి ఆర్ డి ఎ శాఖ తరపున మేముకూడా మహిళా సంఘాలకు ప్రత్యేకంగా వివరిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా కిశోర బాలికలకు ఆర్థిక అక్షరాస్యతను నేర్పించడం కోసం ప్రత్యేకంగా స్నేహ బాలికల సంఘాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు.

డి సి పి ఓ జె ఓంకార్ మాట్లాడుతూ ఈ పిల్లలకు అందించిన వివిధ సేవలను గూర్చి వివరించారు.

ఈ కార్యక్రమంలో ముందుగా ములుగు ప్రభుత్వ ఆస్పత్రి నుండి కలెక్టరేట్ వరకు బాలల భద్రత డ డ్రగ్స్ రహిత తెలంగాణ మరియు మహిళా సంక్షేమ వారోత్సవాలలో భాగంగా అవగాహన ర్యాలీని తీయగా,

అతిథులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై ఎలాంటి వేధింపులు లేకుండా పిల్లల అభిప్రాయాలకు విలువనిచ్చే విధంగా బాలలకు స్నేహపూర్వకశీగా మన ములుగు జిల్లాను నిర్మిద్దామని పిల్లలు చేసిన నినాదాలు మిన్నంటాయి.

అనంతరం ఈ ర్యాలీలో పాల్గొన్న వారంతా కలెక్టరేట్ ముందు మానవహారం గా ఏర్పడి బాలల, మహిళా హక్కులను కాపాడుతామని, డ్రగ్స్ రహితంగా ఈ సమాజాన్ని తీర్చిదిద్దుతామని, సమాజంలోని మూఢ ఆచారాలను, బానిస వ్యవస్థలను రూపుమాపేలా పాటుపడతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ నుండి ములుగు, వెంకటాపూర్, జెడి మల్లంపల్లి మండలాలకు చెందిన సంబంధిత సర్కిల్ ల సీఐ లు, ఎస్సై లు, డి సి ఆర్ బి , యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు సాధికారత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన నాణ్యమైన సేవలందించేందుకు డిపార్టుమెంట్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలు ఏర్పాటు ఎస్ ఈ వెల్లడి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 27 ములుగు** రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ డిపార్టుమెంట్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలను అందుబాటులో ఉంచినట్లు ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో డిపార్ట్మెంట్ వాహనాలు 5 ఏర్పాటు చేశామని ,ఇందులో ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని తద్వారా ప్రతి వాహనంను మానిటర్ చేస్తూ త్వరిత గతిన రైతులకు అసౌకర్యం కలగకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ప్రతి డివిజన్ , సబ్ డివిజన్ పరిధిలో డిపార్టుమెంట్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలు అందుబాటులో ఉంచామని ట్రాన్స్ఫార్మర్ ఒక వేళా కాలిపోయిన వెంటనే సంబంధిత అధికారికి తెలియజేస్తే డిపార్టుమెంట్ వాహనం ద్వారానే తరలింపు 100% చేపడుతున్నామని వివరించారు . వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా అత్యంత ప్రాధాన్యమని, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వెంటనే సేవలు అందించేందుకు ఈ ప్రత్యేక డిపార్ట్మెంట్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ట్రాన్స్ఫార్మర్ దెబ్బతిన్న సందర్భాల్లో ఆలస్యం లేకుండా వెంటనే మరమ్మత్తులు చేయడం లేదా ప్రత్యామ్నాయ ట్రాన్స్ఫార్మర్ను అమర్చడం కోసం ఈ వాహనాలు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ సీజన్ సమయంలో రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు ఇది ఎంతోగానో ఉపయోగకరమని వివరించారు.

సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ట్రాన్స్ఫార్మర్ సమస్య తలెత్తిన వెంటనే ఈ వాహనాల ద్వారా స్పందించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీనివల్ల రైతులకు సమయానికి అందచేస్తున్నామని తద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

రైతులు విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైన వెంటనే సమీప విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా ట్రాన్స్ఫార్మర్ , విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు. ఎటువంటి ట్రాన్స్ఫార్మర్ సమస్యలు తలెత్తిన వెంటనే 1912 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తారని తెలిపారు .

రైతులకు మెరుగైన సేవలు అందించడం ఎన్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేసి రైతులఆదరణ చూరగొనాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ పిలుపునిచ్చారు.

## ములుగు జిల్లాలో హనుమాన్ జండాలను తొలగించిన మున్సిపల్ కమిషనర్ అగ్రహంతో హనుమాన్ భక్తులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 27 ములుగు .** ములుగు చౌరస్తాలో జాతీయ రహదారి మీద ఏర్పాటు చేసిన హనుమాన్ జండాల తొలగింపు చాలా బాధాకరం. భగవంతుని జండాలను పార్టీ జెండాలతో పోల్చి తీసేయడం కమిషనర్ అవివేకమైన చర్య:గంద్రకోట కుమార్.

ఈ మధ్యన జరిగిన హిందూ సమ్మేళనం దృష్ట్యా ములుగులో సుమారు 2 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి హనుమాన్ జండాలు మరియు కాషాయ తోరణాలు భారీ స్థాయిలో జాతీయ రహదారి మీద 4 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసిన విషయం మనందరికీ తెలిసినదే అయినప్పటికీ ములుగు మున్సిపాలిటీ కమిషనర్ ఓర్వలేని తనంతో మొత్తం హనుమాన్ జెండాలను తోరణాలను కార్యక్రమం మీద పగ పట్టినట్లు తన సిబ్బందితో మెయిన్ రోడ్డు మీద ఎక్కడ కనిపించకుండా తీయించాడు.

ఈ సంఘటనని నిరసిస్తూ నేడు ములుగులో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ములుగు మున్సిపాలిటీ ప్రధాన ద్వారం దగ్గర మున్సిపాలిటీ కమిషనర్ తుగ్లక్ విధానాలకు వ్యతిరేకంగా నేడు ధర్నా చేయడం జరిగింది. హనుమాన్ జండాలు మరియు తోరణాలు ఏ పార్టీకి సంబంధించినవి కావని, అవి ధర్మబద్ధమైనవని కమిషనర్ గారు గుర్తు ఎరగాలని, అవి తొలగించడానికి ఏ పార్టీల జెండాలో కావనే విషయం అవగతం చేసుకోవాలని, అలాగే హిందువుల మనోభావాలతోటి ఆడుకోవద్దని కోరుచున్నాము.

మే 12వ తేదీ రోజున హనుమాన్ పెద్ద జయంతి పండగ ఉన్న కారణంగా ...ఇప్పటికైనా తొలగించిన హనుమాన్ జండాలని,తోరణాలని మళ్లీ మున్సిపల్ సిబ్బందితో ఏర్పాటు చేయించాలని శ్రీ క్షేత్రం ఆలయ కమిటీ అధ్యక్షులు గంద్రకోట కుమార్ కోరనైనది.

లేనియెడల ములుగు పట్టణ బంద్ కి పిలుపునిస్తామని తెలుపుతూ... కమిషనర్ గారు వారి తీరుని మార్చుకోవాలని కోరుచున్నాము.

ఈ ధర్నా కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, హనుమాన్ స్వాములు అనుముల సురేష్, ఇమ్మడి రమేష్, బాణాల రాజు, బైకానీ నటరాజ్ ,చింతలపూడి భాస్కర్ రెడ్డి, సిరికొండ బలరాం, గాదం కుమార్, కొనుపుల కుమార్, అల్లే శోబన్, భూక్య జవహర్, ఇమ్మడి రాకేష్ యాదవ్, గంగిశెట్టి రాజ్ కుమార్, ఎలుకతుర్తి శ్రీహరి, సూర్యదేవర విశ్వనాథ్, మమన్ యాదవ్, లకావత్ రాజ్ కుమార్, భాష వేన మహేందర్ దొంతి రెడ్డి రవి రెడ్డి, అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా కి నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన, దివాకర టీ.ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీడబ్ల్యూజెఎఫ్ H-2843 ఖమ్మం జిల్లా కమిటీ.



**ఖమ్మం జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ఖమ్మం,27 ఏప్రిల్ : ఖమ్మం నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన దివాకర టీ.ఎస్ కి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన, టీడబ్ల్యూజెఎఫ్ (ఎ-2843) ఖమ్మం జిల్లా కమిటీ.

ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ వారు మాట్లాడుతూ, 2017 లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఎటువంటి మచ్చ లేకుండా, పలు జిల్లాలలో పనిచేసి ఖమ్మం జిల్లా లో పదవి బాధ్యతలు చేపట్టిన, కలెక్టర్ దివాకర కి శు భాకాంక్షలు తెలియజేసారు.

మీరు బాధ్యతలు నిర్వర్తించిన, ప్రతి జిల్లాని ఎంతో సర్వాంగ సుందరంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారు. అదేవిధంగా మా ఖమ్మం జిల్లాని కూడా హైదరాబాద్ కి ధీటుగా మరో హైదరాబాద్ గా మీరు సుపరిపాలన అందించి, ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నాను అని అన్నారు.

మా జర్నలిస్టు లు సమాజానికి నాలుగో స్తంభంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి లాగా పనిచేస్తున్నారు. కావున వారికి దక్కాల్సిన 23.02 ఎకరాల భూమి సాంక్షన్ అయి ఉంది. అట్టి భూమిని ఇండ్ల స్థలాలుగా ఇప్పించాలని, అదేవిధంగా హెల్త్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్ స్కూళ్లలో విద్యను అభ్యసిస్తున్నారు, వారికి ఫీజులో రాయితీని మీ చొరవతో కల్పించాల్సిందిగా కోరుతూ,

బడుగు, బలహీన వర్గాలకు, మీరు ఎప్పుడూ చేదోడు వాదోడుగా, పేదల పెన్నిధిగా ఉండాలని, కోరారు.



ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ (H-2843) కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, టీబీజేఎ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఎ నగర సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 26 ములుగు** సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 59 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 09, ఇందిరమ్మ ఇండ్లు 10, పెన్షన్ 27, ఉపాధి కల్పన 02, ఇతర శాఖలకు సంబంధించినవి 11 ఫిర్యాదులు అందాయి.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ చంద్రశేఖర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన సంక్షేమ హాస్టళ్లలో మెస్, కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలి

## భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 27 ఏటూరు నాగారం** ఐటిడీఏలో నిర్వహించిన గ్రీవెన్స్ సమావేశంలో ఐటిడీఏ డీ.డి. జనార్ధన్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.లి

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ మాట్లాడుతూ---

ములుగు జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు తమ చదువును కొనసాగించడానికి హాస్టళ్లపై ఆధారపడుతున్నారు. అయితే, విద్యార్థుల కోసం ప్రభుత్వం విడుదల చేయాల్సిన మెస్ మరియు కాస్మెటిక్ బిల్లులు

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉండటం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు.

ఐటిడిఏ వ్యాప్తంగా సుమారు 10వేల కి పైగా పైగా విద్యార్థులు సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటుండగా, కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మెస్ బిల్లులు సమయానికి విడుదల కాకపోవడంతో విద్యార్థులకు సరైన ఆహారం అందడం లేదు. ఫలితంగా వారు నాసిరకం భోజనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.



అదేవిధంగా, నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో వార్డెన్లు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని వడ్డీలతో హాస్టళ్లను నిర్వహిస్తున్నారు. సరఫరాదారుల దగ్గర కూడా అప్పులు చేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దీనివల్ల విద్యార్థుల ఆహార నాణ్యత దెబ్బతిని, వారు మానసికంగా కూడా ఒత్తిడికి గురవుతున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న అన్ని మెస్ బిల్లులను విడుదల చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో కాకుండా ఆచరణలో చూపించాలని అన్నారు.

అలాగే, హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎండ తీవ్రత దృష్ట్యా మంచినీటి కుండలు ఏర్పాటు చేయాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ, జిల్లా కార్యదర్శి టి.ఎల్. రవి, సాయి మిథున్, ప్రేమ్ పాల్గొన్నారు.

# మర్పల్లి మండలంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 27(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల కేంద్రంలో (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మధుకర్,మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి ,టౌన్ పార్టీ అధ్యక్షులు గఫ్ఫార్ ,సీనియర్ నాయకులు బట్టు రమేష్ ,యూత్ అధ్యక్షులు మధుకర్ ,పార్టీ ఉపాధ్యక్షులు రమేష్ మిత్ర ,పంచాలింగల్ సర్పచ్ మహేందర్ ,మాజీ కో అప్షన్ సోహెల్ ,మండల నాయకులు మంగలి రమేష్ ,శంకర్ రెడ్డి ,ఖాజా యాదవ రెడ్డి,షరీఫ్ ,కృష్ణ రెడ్డి ,చంటి ,ఆనంతి ,సంతోష్ ,నర్సిములు, రవి, దానియేలు , ఘనపూర్ సంతోష్,తదితరులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు



# శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 27 మంగాపేట** శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి ఈ రోజున

వారి దేవస్థానం మల్లూరు 27-04-2026నుండి06-06-2026 వరకు జరుగు బ్రహ్మొత్సవాల్లో బాగంగా మొదటి రోజు అనగా 27-04-2026సోమవారం ఉ..9గం.. విష్వక్సేనపూజ.భగవత్ పుణ్యం వచనం.రక్షాబందం.ఉత్సవమూర్తుల స్నపనం.సా::6.గం..అంకురార్పణ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం మల్లూరు 27-04-2026నుండి06-06-2026 వరకు జరుగు బ్రహ్మొత్సవాల్లో బాగంగా మొదటి రోజు అనగా 27-04-2026సోమవారం ఉ..9గం.. విష్వక్సేనపూజ.భగవత్ పుణ్యం వచనం.రక్షాబందం.ఉత్సవమూర్తుల స్నవనం.సా::6.గం..అంకురార్పణ మొదలయ్యాయి

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## 225 అర్జీల రాక







**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -- 27 (ప్రజాబలం ప్రతినిధి)**సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 225 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు.చేనేత జౌళి శాఖ, సీ సెక్షన్ సూపరింటెండెంట్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఈఈ పీఆర్, జిల్లా ఎక్సైజ్ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ, ఈడీఎం, నీటి పారుదల శాఖ, ఎంపీడీఓ ఇల్లంతకుంట, తహసీల్దార్ ఆఫీస్ గంభీరావుపేట, తహసీల్దార్ ఆఫీస్ వీర్నపల్లికి ఒకటి చొప్పున వచ్చాయి.సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీ సెక్షన్ సూపరింటెండెంట్, డీఆర్డీఓ, ఎంపీడీఓ చందుర్తి, ఎంపీడీఓ వేములవాడ రూరల్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, తహసీల్దార్ ఆఫీస్ బోయినపల్లి, ఎస్పీ కార్యాలయం,తహసీల్దార్ ఆఫీస్ ఎల్లారెడ్డిపేటకు 2 చొప్పున, తహసీల్దార్ ఆఫీస్ చందుర్తి, రుద్రంగి, సిరిసిల్ల, ఎస్డీసీకి 3 చొప్పున, ఎంపీడీఓ తంగళ్లపల్లి, తహసీల్దార్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్దార్ ఆఫీస్ వేములవాడకు 4, జిల్లా సంక్షేమ శాఖ, సెస్ ఎండీ, ఎంపీడీఓ గంభీరావుపేట, కోనరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేటకు 5, తహసీల్దార్ ఆఫీస్ ఇల్లంతకుంటకు 6, తహసీల్దార్ ఆఫీస్ వేములవాడ రూరల్, విద్యా శాఖ, ఉపాధి కల్పన శాఖకు 7 చొప్పున, ఎంపీడీఓ వేములవాడ కు 8, గృహ నిర్మాణ శాఖ, తహసీల్దార్ ఆఫీస్ కోనరావుపేటకు 9, ఆర్డీఓ వేములవాడ, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం 10, తహసీల్దార్ ఆఫీస్ తంగళ్లపల్లికి 12, ఆర్డీఓ సిరిసిల్లకు 19, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల 35కు చొప్పున రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజావాణి పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 27 ములుగు** సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 59 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 09, ఇందిరమ్మ ఇండ్లు 10, పెన్షన్ 27, ఉపాధి కల్పన 02, ఇతర శాఖలకు సంబంధించినవి 11 ఫిర్యాదులు అందాయి.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ



వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ చంద్రశేఖర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 26 ఏటూర్ నాగారం** భారత రాష్ట్ర సమితి (దీ=ా) పార్టీ ఏప్రిల్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, గౌరవ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పార్టీని స్థాపించిన నాటి పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఈ సంబరాలు జరిగాయి

ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపు మేరకు,

ఈ సందర్భంగా మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ఖాజా పాషా గారు పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయకులు మరియు కార్యకర్తలకు శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎండి ఖాజా పాషా మాట్లాడుతూ.. నాడు అసాధ్యమన్న తెలంగాణను సుసాధ్యం చేసేందుకు కేసీఆర్ పార్టీని స్థాపించి, కోట్లాది మంది ప్రజల ఆశయాలను నెరవేర్చారని కొనియాడారు. జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు సారథ్యంలో ఏటూరునాగారంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు

బిఈ కార్యక్రమంలో ఉద్యమకారులు నూతి కృష్ణమూర్తి, తుమ్మ కూనూరు అశోక్ గౌడ్, సప్పిడి రామ్ నరసయ్య, ఎండి వలీ బాబా, సయ్యద్ సర్దార్ పాషా, సయ్యద్ సఫియా, బట్టు రమేష్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు యువజన సభ్యులు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమాలను మొదలెట్టిన మణికొండ బి.ఆర్.ఎస్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 27 ఏప్రియల్ 2026**పాతిక సంవత్సరాలకు పూర్వం ఉద్యమానికి ఊపిరిపోస్తూ, నిరసన కార్యక్రమాలతో ముందుకు సాగి ప్రత్యేక తెలంగాణాను సాధించి అపరిష్కృత ప్రజా సమస్యలను పరిష్కరించిన ఘనత కేవలం గులాబీ దళ సైనికులకు మాత్రమే ఉన్నాదని, అదే స్ఫూర్తితో ప్రస్తుత తరుణంలో భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక మణికొండ నాయకులు నిరసన కార్యక్రమాలను మొదలెట్టడం జరిగినది. అందులో భాగంగా అపరిష్కృత ప్రజా సమస్యలను పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించినను నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం పరిపాటి కాగా మణికొండ పుప్పాలగూడ శ్మశాన వాటికకు పూర్వ కాలం నుండి రాకపోకలు ఉన్న దరిమిలా కాలక్రమేనా ప్రస్తుత కాలంలో అట్టి రహదారిని మూసి వేయడం జరిగినది. తత్ ఫలితముగా ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవు తున్నారనీ కావున శ్మశాన వాటిక దారి పునరుద్ధరించాలనీ డిమాండ్



చేస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు సోమవారం రోజున చేపట్టిన నరసింహ స్వామి ఆలయం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమంనకు పార్టీలకు అతీతంగా స్థానిక యువకులు, మహిళలు, వయోజనులు పాల్గొనగా స్పందన జోరుగా ఉన్నదని స్థానిక పార్టీ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ తెలియ జేసినారు. మణికొండ పురపాలక సంఘానికి ప్రస్తుత మున్సిపల్ కార్పొరేషన్ కు ఇలాంటి అపరిష్కృత ప్రజా సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చినను సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నం చేయడం లేదని, ఇట్లాగే కొనసాగితే ఇట్టి నిరసన కార్యక్రమాలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించడమైనది. గత వారం రోజుల క్రితం మున్సిపాలిటీ అధికారుల ఆదేశాల ప్రకారం వీధి వ్యాపారస్తుల తొలగింపులు జరిగాయని స్థానిక మున్సిపల్ సిబ్బంది తెలియ జేసినారు. అట్టి ఆదేశాలే నిజమైతే ఏ కారణముగా ఆక్రమణలకు గురైన శ్మశానవాటిక దారి ఎందుకు తొలగించ లేదో ప్రజలకు తెలుపాలని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవము





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 27 ఏప్రియల్ 2026**బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కన్నుల పండుగగా జరుపుకున్న సందర్భముగా పుప్పలగూడ కూడలి మరియు మణికొండ పాత ఆంధ్రాబ్యాంక్ కూడలి వద్ద జెండా పండుగ నిర్వహించిన సందర్భముగా స్థానిక కార్యకర్తలు, పార్టీ అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసినారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 27 ములుగు** మండల పరిధిలోని గ్రామాలైన, అంకన్న గూడెం, పంచోతుకులపల్లి, సర్వాపురం, పెగడపల్లి, కొత్తూరు, గ్రామాల్లోని గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను.సోమవారం ములుగు మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్ ల తో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానుందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని వారు తెలిపారు ,రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం .మద్దతు ధరతో (ఏ –గ్రేడ్ ?2389, కామన్ ?2369) దళారుల ప్రమేయం లేకుండా రైతులు తమ పంటను ఈ కేంద్రాల్లో అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో, ఏపీఎం శ్రీనివాస్, స్థానిక సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ,సీసీ, పిపిసి కమిటీ సభ్యులు, వివో ఏలు, రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తికోయ గుడాలలో నీటి దాహార్తిని తీర్చుటకు బోరింగ్, రోడ్డు సౌకర్యం కరెంట్ సౌకర్యం కల్పించాలని FDO గారిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 26 ఏలూరు నాగారం**ఏటూరునాగారం ఖీఱూ ఫారెస్ట్ అధికారి గారిని కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు చిటమట రఘు ఆధ్వర్యంలో గుత్తి కోయగూడెం వాసులతో కలవడం జరిగింది.బి

ఈ విషయమై ఎఫ్ డి ఓ గారు సానుకూలంగా స్పందించినారు కొత్త పోడు చేస్తే(అడవిని నరికితే) అట్టి గుడాలు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి మేము అభివృద్ధి జరగదని పాతపోడు లోనే వ్యవసాయం చేసుకుంటే అట్టి గుడాలకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని ఖీఱూ తెలియజేస్తూ అన్నారు. ఎక్కడైతే గుత్తికోయ గూడాలు ఉన్నాయో ఈ వేసవి సమయంలో నీళ్లు లేక ఇబ్బంది పడుతుంటే అట్టిగూడాలకు బోరింగులు వేసుకునే పర్మిషన్ ఇవ్వాలని కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు చిటమట రఘు కొరినారు...

# ప్రైమరీ హెల్త్ సెంటర్ కలెక్టర్ తనిఖీ



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 27:**మేడ్చల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సోమవారం మేడ్చల్ పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సేవలు అందుతున్న తీరుపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ ప్రతిరోజూ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు, మెడిసిన్ స్టోరేజ్ ఏరియాను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. ముఖ్యంగా ట్యాబ్లెట్ల ఎక్స్‌పైరీ డేట్లను (గడువు ముగిసే తేదీలను) స్వయంగా తనిఖీ చేసి, నాణ్యమైన మందులు మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి వారికి కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మరియు సిబ్బందికి ఉపయోగపడే విధంగా అదనపు వాష్‌రూమ్ సౌకర్యం కల్పించాలని సిబ్బంది కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రతిపాదనలు పంపాలని, త్వరలోనే వాష్‌రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డిప్యూటీ తహసీల్దార్ అనూష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సోమాజిగూడా లోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ప్రత్యేకంగా బసవతారకం కాన్సర్ హాస్పిటల్ కాన్సర్ స్క్రీనింగ్ కాంప్



**హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రజాబలం ప్రతినిధి:** 26 ఏప్రిల్, హైదరాబాద్ :సోమాజిగూడా లోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ప్రత్యేకంగా బసవతారకం కాన్సర్ హాస్పిటల్ కాన్సర్ స్క్రీనింగ్ కాంప్ ను నిర్వహించింది.

ఈ సందర్భంగా ఓరల్ స్క్రీనింగ్, చెస్ట్ ఎక్స్ రే, మహిళల కోసం పాప్ స్మియర్, బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్ (మెడ, పొట్ట, పొత్తి కడుపు) పరీక్షలు చేశారు. ఉచిత డాక్టర్ కన్సల్టేషన్స్, అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 150 మంది జర్నలిస్టులు ఈ పరీక్షలను చేయించుకున్నారు.

పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ తీసుకున్న ఈ ఇనిషియేషన్ కి ధన్యవాదాలు తెలిపారు.



చాప కింద నీటిలా బయట పడుతున్న కాన్సర్ ల విషయంలోటెస్టులే కీలకమని, అడగ్గానే ఈ కాంప్ నిర్వహించిన బసవతారకం హాస్పిటల్ డాక్టర్స్, ఇతర సిబ్బందికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్. విజయ్ కుమార్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రమేష్ వరికుప్పల, వైస్ ప్రెసిడెంట్ అత్తలూరి అరుణ, కోశాధికారి రమేష్ వైట్ల, జాయింట్ సెక్రటరీ చిలుకూరి హరిప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈసీ మెంబెర్లు రచన ముడుంబై, రాజేశ్వరి కళ్యాణం కూడా ఈ క్యాంపులో పాల్గొన్నారు.

# వికలాంగులకు సర్టిఫికెట్ జారీలో జాప్యం లేదు...
# మెరుగైన తీరులో వికలాంగులకు సదుపాయాలు అందుతుంది....



**నాగర్ కర్నూలు జిల్లా ప్రజాబలం ప్రతినిధి** వికలాంగుల పరిరక్షణ సమితి నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు,వారి ఆధ్వర్యంలో సోమవారం రోజు సమావేశం నిర్వహించడం జరిగింది . నాగర్ కర్నూల్ జిల్లాలోని వికలాంగులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో ఉమ్మడి జిల్లా యందు ఈ జిల్లా అధికారుల సేవలు మెరుగ్గా ఉన్నాయని తీర్మానించారు.ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో సదరం అధికారుల తీరు సర్టిఫికెట్లు జారీ చేయడంలో అధికారుల వైఖరి మెరుగ్గా ఉన్నదని వికలాంగులకు సేవలు స్పష్టంగా మంచిగా జరుగుతున్నాయని తీర్మానించారు. శిబిరానికి వచ్చిన వారికి కుర్చీలు,నీటి వసతి కల్పించారని అన్నారు. కొంత మంది నాయకులుగా చలామణి కావడం కోసం సంఘానికి వికలాంగులకు చేటుఅని అన్నారు. నాయకునిగా పత్రిక ప్రకటన ఇచ్చిన వ్యక్తి తీరు మారలి అన్నారు.ఈసమావేశం లో వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు నారాయణ,శ్రీశైలం,

సభ్యులు మంతటి కృష్ణయ్య,సేరి కాశన్న, వడ్డేమాన్ రాజు,వెలుగొండ శంకర్,పరశురాములు,మంతటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణకు ప్రచార రథం ప్రారంభం




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 27:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 27- ఏప్రిల్ 2026 రోజున జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల చట్టాలపై ప్రచార రథాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి మరియు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ గ్రామాన, వాడ వాడల్లో ప్రచారంలో భాగంగా బాల్య వివాహాల గురించి, అక్రమ దత్తత గురించి, బాలలపై జరిగే లైంగిక వేధింపుల గురించి ప్రచారం చేస్తూ ఎక్కడైనా పిల్లలపై అఘాయిత్యాలు జరిగితే వెంటనే 1098 కి సమాచారం ఇవ్వాలని డ్రగ్స్ కు నువ్వు చెప్పండి డ్రగ్స్ కు దూరంగా ఉండండి మాదకద్రవ్యాలను పిల్లల దూరంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 67 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ఉండగా, మొత్తం1800 పిల్లలు ఉన్నారు. ఇందులో అనాధ పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రాలు మరియు కులధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్స్, సదరన్ సర్టిఫికెట్లను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి పిల్లలకు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ, జిల్లా కార్మిక శాఖ బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమల దేవి , సిడబ్ల్యూసీ మెంబర్ రామ్మోహన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి మండలంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 27(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల కేంద్రంలో (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మధుకర్,మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి ,టౌన్ పార్టీ అధ్యక్షులు గఫ్ఫార్ ,సీనియర్ నాయకులు బట్టు రమేష్ ,యూత్ అధ్యక్షులు మధుకర్ ,పార్టీ ఉపాధ్యక్షులు రమేష్ మిత్ర ,పంచాలింగల్ సర్పచ్ మహేందర్ ,మాజీ కో అప్షన్ సోహెల్ ,మండల నాయకులు మంగలి రమేష్ ,శంకర్ రెడ్డి ,ఖాజా యాదవ రెడ్డి,షరీఫ్ ,కృష్ణ రెడ్డి ,చంటి ,ఆనంతి ,సంతోష్ ,నర్సిములు, రవి, దానియేలు తదితరులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు



# ఆఫ్టర్ కేర్ కార్యక్రమం ద్వారా యువతకు భవిష్యత్ బాటలు

### 18 ఏళ్లు దాటిన బాలలకి జీవనోపాధి మార్గాలు కార్యక్రమం ప్రారంభం

### జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 27:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో ప్రజా ప్రభుత్వం కార్యక్రమం మరియు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా ఆఫ్టర్ కేర్ 211 పిల్లలు 67 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 27-ఏప్రిల్ 2026 రోజున జాన్ ఫౌండేషన్ బాలుర ఆశ్రమం ఆధ్వర్యం ఆఫ్టర్ కేర్ కార్యక్రమంలో భాగంగా యువతకు సంరక్షణ అనంతరం మద్దతు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ నుండి బయటకు వచ్చే 18 సంవత్సరాల పైబడిన యువతకు మార్గదర్శనం, నివాసం నైపుణ్యభివృద్ధి, మరియు జీవనోపాధి కల్పన, గురించి తెలియజేస్తూ ఇట్టి కార్యక్రమంలో బాలలకు జనన ధ్రువీకరణ పత్రాలు మరియు కుల ధృవీకరణ పత్రాలకు పంపిణీ పాటు పిల్లలు సమాజంలో స్థిరపడేందుకు అవసరమైన మద్దతు అందించడం మా యొక్క ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువతి యువకులు స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు ప్రభుత్వం ఇస్తున్న నైపుణ్య శిక్షణలో మరియు వినియోగించుకుంటూ మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారూ, పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ పిల్లల సంరక్షణ సేవలు భవిష్యత్తుకు బలమైన పునాదులు అవుతాయని ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో ఉప్పల్ మండలం తహసిల్దార్ పుల్ సింగ్, డిప్యూటీ డిఎంహెచ్వో కీసర డివిజన్ సత్యవతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ రాజారెడ్డి, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమల దేవి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, డాన్ బాస్కో నిర్వాహకులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పీఏసీఎస్ కేంద్రం వద్ద మక్క రైతుల దుస్థితి

నాగర్ కర్నూలు రైతులు రాత్రి పూట నేలపై పడుకుని, క్యూలైన్లలో పేపర్లు పెట్టి పంట కొనుగోళ్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. తాడూరు పీఏసీఎస్ కేంద్రం వద్ద రాత్రి వేళ నేలపై పడుకుని, క్యూలైన్లలో పేపర్లు పెట్టి మక్కజొన్న పంట కొనుగోళ్ల కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వం మక్కజొన్న పంట కొనుగోళ్లలో విఫలం అయిందని, కనీసం గన్నీ బ్యాగుల సరఫరా కూడా సక్రమంగా చేయడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దళారులు గన్నీ బ్యాగులు దొంగచాటుగా అమ్ముకుంటున్నారని, ప్రజా పాలన అని దొంగ పాలన తెచ్చారని ఆరోపించారు. అధికారులు కూడా నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నారని అన్నారు. దాదాపు 100 మంది ఇక్కడే పడుకున్నామని, ఒక్క నాయకుడు, అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గన్నీ బ్యాగులు సరఫరా చేసి, మక్కజొన్న కొనుగోళ్లు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# ఎంబీబీఎస్ చదువుకు చదువుల తల్లికి చేయూత



ముందు ఉంచారు.రాబోయే విద్యా సంవత్సరంలో తగిన విద్యార్థి/ విద్యార్థిని ని ఎంపిక చేసి మీకు తెలియజేస్తానని తెలిపాను.. అనుకోకుండా ఎక్కడో తెలంగాణ లోని ఈ గిరిజన అమ్మాయి గురించి నా దృష్టిలోకి రావటంతో శ్రీమతి శైలజ ఛ సంతోష్ వర్మ లను సంప్రదించటం, వారు సంతోషంగా 30,000? అందించారు.. అంతేకాకుండా తాము అందించిన మొత్తానికి ఖర్చు చేసిన బిల్లు వివరాలు, సబ్జెక్టు బ్యాక్ లాగ్ లేకుండా చదువు కొనసాగిస్తే రాబోయే రెండు సంవత్సరాలలో రెండు దఫాలుగా మరొక 70,000? అందించేందుకు సంతోషంగా అంగీకారం తెలిపారు.

శ్రీ సంతోష్ వర్మ ఛశైలజ దంపతులకు మానవతా మూర్తులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను..



**KALOJI NARAYANA RAO UNIVERSITY OF HEALTH SCIENCES**

Warangal, Telangana State - 506 002.

**STATEMENT OF MARKS**

Sl.No: 240550125267 Date: 13th October 2025

Name of the Candidate: KUDUMULA SATHWIKA Registration No: 2401055027

Name of the College: GOVERNMENT MEDICAL COLLEGE, MULUGU

Name of the Exam: I MBBS (2024 Regulation) Examination held in the month of Sep 2025

| Subject | Internal | | University Examination: Theory Paper-I | | Paper-II | | Total (Paper I & II) | | Practical | | Grand Total | | | Result |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Max | Sec | Max | Sec | Max | Sec | Max | Sec | Max | Sec | Max | Min | Sec | |
| BIOCHEMISTRY | 200 | 123 | 100 | 56 | 100 | 62 | 200 | 118 | 100 | 77 | 300 | 150 | 195 | First Class |
| HUMAN ANATOMY | 200 | 123 | 100 | 47 | 100 | 46 | 200 | 93 | 100 | 72 | 300 | 150 | 165 | Pass |
| PHYSIOLOGY | 200 | 119 | 100 | 50 | 100 | 42 | 200 | 92 | 100 | 71 | 300 | 150 | 163 | Pass |

Max Marks : 900 Secured Marks : 523 Secured Marks in Words : Five Hundred Twenty Three

Result : Pass

Note:
1. Candidate shall secure 50% in Internal Assessment for eligibility. These marks are not added to University exam.
2. University examination Candidate shall secure 40% minimum in theory and 40% minimum in practical.
3. Candidate has to secure 50% aggregate in theory and practical's together for passing the exam.

Distinction - 75% and above of aggregate in First attempt
First Division - 65% to 74.99% of aggregate in First attempt
Pass - 50% to 64.99% of aggregate

1. Max: Maximum; 2. Sec: Secured; 3. Univ: University; 4. NE:Not Eligible; 5. AB: Absent; 6. AP: Already Passed; 7. NA: Not Applicable; 8. NR: Not Registered for this examination; 9. (F): Fail; 10. NE(AT) - Not Eligible (Absent in Theory)

❖Any discrepancy in the above entries or results published and the marks noted above, must be brought to the notice of COE immediately.
❖Marks memo is invalid without Principal's Signature

Principal — Controller of Examinations

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 26 నాగారం** ఎక్కడి ములుగు జిల్లా భూటరం ఎక్కడి నెల్లూరు ఎక్కడి కోనసీమ లోని బట్టేలంక? ఎక్కడి ఆస్ట్రేలియా? ఎక్కడి హైదరాబాద్? వీరందర్నీ ఒక మంచి కార్యక్రమం కల గాలిపింది..

తెలంగాణ రాష్ట్రం(ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఒక గ్రామం భూటారం లో తండ్రిని కోల్పోయిన సాత్విక (గిరిజన బిడ్డ, ముగ్గురు అక్కలు, ఒక్క తమ్ముడు) చిన్నతనం నుంచి చదువులో భాగా రాణించడంతో ఉపాధ్యాయులు గ్రామస్తులు సహకారంతో భద్రాచలం ఎస్టీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసి నీట్ పరీక్ష లో ర్యాంకు సాధించి వీదీదూ సీటు సాధించి ములుగు మెడికల్ కాలేజీలో చదువుతుంది.

అత్యంత నిరుపేద కుటుంబం కావటంతో తల్లి తాను చదివించలేనని చెప్పటంతో ములుగు ఐటిడిఏ అధికారుల అండతో తొలి సంవత్సరం విద్య పూర్తి చేసింది.

రెండో సంవత్సరం ఫీజుల తో పాటు ఇతర ఆర్ధిక కారణాలతో చదువు కొనసాగించలేని నిస్సహాయ స్థితిలో ఉన్న విద్యార్థి ఇంటర్మీడియట్ లోని ప్రిన్సిపాల్ ద్వారామానవతా మూర్తులు (గ్రూప్ సభ్యులైన శ్రీ అక్కరాజు రాజేశ్వరావు (నెల్లూరు) వారిని ఆశ్రయించింది.వారు ఈ అమ్మాయి స్థితి ని మన మానవతా మూర్తులు సంస్థ అధ్యక్షులు బోనం రాజు దృష్టిలో ఉంచారు.

దాంతో అనేక అంశాలు ఆమె స్థితిగతులు అన్నీ పరిశీలించిన మీదట ఆమెకు సహాయం చేసి చదువు కొనసాగించేలా చేయాలనే ఆకాంక్షతోఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్(డెహ్రాడూన్) హోదాలో పదవీవిరమణ చేసి ప్రస్తుతం ప్రైవేటు ఏవియేషన్ లో పైలెట్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ ముదుండి సంతోష్ వర్మ ఛ శైలజ (డెహ్రాడూన్, ఆస్ట్రేలియా) దంపతులు అందించిన 30,000?ఆర్థిక సహకారాన్ని హైదరాబాద్ రిలాక్స్ గ్రూపు ఛైర్మన్ శ్రీ పిండి నాగ వెంకట సుబ్బారావు(పివిఎన్ సుబ్బారావు) (హైదరాబాద్) గారి చేతులు మీదుగా ఆదివారం నాడు అందించారు.

శ్రీమతి శైలజ (ఆస్ట్రేలియా) మూలాలు నా స్వగ్రామం బట్టే లంకకు చెంది ఉండటంతో తల్లి,మేనమామల ద్వారా మన మానవతా మూర్తులు సంస్థ చేస్తున్న సేవాకార్యక్రమాలకు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు భర్త ప్రోత్సాహంతో పలుమార్లు చిరు మొత్తాలు సహాయం అందించారు.. అంతేకాకుండా గత ఫిబ్రవరిలో ఎవరైనా పేదింటి బిడ్డ చదువుకు ఆర్థిక ఇబ్బంది ఉంటే పెద్ద మొత్తంలో సహాయం అందించే ఆలోచనను తన బంధువుల ద్వారా నా సాత్విక వివరాలు సేకరించే క్రమంలో క్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక సహాయ కార్యక్రమాలు చేస్తున్న హోప్ హెల్పింగ్ ఫౌండేషన్ వారిని ఎంక్వైరీ కోసం సంప్రదించాను..ఆ తరుణంలో ఆమె వివరాలు అందించడంతోపాటు ఆ అమ్మాయి చిరు అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిని గమనించి నాకు తెలియకుండానే 10,000? పంపి వారి పెద్ద మనసు చాటటం తో పాటు తప్పక సహాయం చేయాల్సిన అంశాన్ని నా ముందు ఉంచారు.. హోప్ హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులకు,అధ్యక్షుడు శ్రీ కలిశెట్టి శ్రీనివాస్ గారికి నమస్సులు తెలుపుతున్నాను..

నిన్నటి రోజున తన చేతులమీదుగా ఈ సహాయం అందించిన శ్రీ ాచీఎ సుబ్బారావు గ తనవంతు సహాయం అందించేందుకు పలుమార్లు మా మీద ఒత్తిడి చేసినప్పటికీ సున్నితంగా వారించి మరొక మంచి కార్యక్రమంలో మీ సహాయం తప్పకుండా తీసుకుంటామ నే హామీ ఇచ్చిన తర్వాతనే తన చేతులమీదుగా అందించారు. ఈ క్రమంలో వారి మనసు నొప్పించి ఉంటే క్షంతవ్యుణ్ణి.

ఇలా విభిన్న ప్రాంతాలకు చెందిన మంచి వ్యక్తులు సహకారంతో సాత్విక చదువు కొనసాగనుందని తెలుపుతూ మానవతా మూర్తులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను

# పట్లూర్ బీసీ నాయకులు రాష్ట్ర బీసీ నాయకుడు బీరప్ప కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 27(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**రాష్ట్ర బీసీ నాయకులు బీరయ్య యాదవ్ గారీ ఏకైక కుమారుడు ఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకున్న నాయకులు వెంటనే పట్లూరు బీసీ నాయకులు వారి ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చి మనో ధైర్యం ఇచ్చి పరామర్శించడం జరిగింది,ఈ కార్యక్రమం లో పట్లూరు మాజి సర్పంచ్ ఇందిర అశోక్, మాజి ఎంపీటీసీ బుదారం రవి, పంచలింగాల్ మాజి ఎంపీటీసీ నైనావతి రవి, మాజి సర్పంచ్ జి. నర్సిములు అన్నా కుమారుడు గొల్ల నర్సింగ్ మల్లేశం, బిఆర్ఎస్,పట్లూరు అధ్యక్షులు జి. అశోక్, రాష్ట్ర బీసీ విద్యార్థుల ప్రధాన కార్యదర్శి సిరిపురం రవి, గురువీర్ యాదవ్, డీలర్ ప్రభాకర్, వన్మలి నారాయణ, మాజి వార్డ్ మెంబర్ ఒగ్గు శ్రీశైలం, జోగిని రాచయ్య,, జోగిని గోపాల్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో ట్రావెల్స్ బస్సు దగ్ధం

మెదక్ మూసాయిపేట వద్ద జాతీయరహదారిపై ట్రావెల్స్ బస్సు దగ్ధమయింది. మెదక్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. అయితే, ప్రమాదం జరిగి సమయంలో బస్సులో ప్రయాణికులెవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేసారు. బస్సు డ్రైవర్ పరారయ్యాడు.

# ఆరోగ్యమిత్ర ఉపాధి అవకాశం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నుండి తెలియజేయబడినది ఏమనగా, జిల్లాలోని ఫీల్డ్ కార్యకలాపాల కోసం ఆరోగ్యమిత్ర పోస్టులను భర్తీ చేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఎంపికైన అభ్యర్థులను టిమ్స్, సనత్‌నగర్, హైదరాబాద్‌లో విధులు నిర్వహించుటకు నియమించబడతా రు.

మొత్తం 34 ఆరోగ్యమిత్ర పోస్టులు (ఔట్‌సోర్సింగ్ ఆధారంగా) భర్తీ చేయబడనున్నారు

లిఅర్హతలు:

విద్యార్హత: ఏదైనా డిగ్రీతో పాటు డి సి ఏ

లిఅనుభవం: కనీసం 2 సంవత్సరాలు

లినివాసం: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థానిక అభ్యర్థులు మాత్రమే అర్హులు

లిదరఖాస్తువిధానం:

అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారమ్ డౌన్‌లోడ్ చేసుకోవాలి: ష్ట్రps://medchal-malkajgiri.telangana.gov.in??

లిదరఖాస్తు సమర్పణ తేదీలు:

28-04-2026 నుండి 29-04-2026 వరకు

లిసమయం: ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు

లిదరఖాస్తు సమర్పణ స్థలం:

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయం,

ఫ్లీ1, ×ఞూజ, అంతాయిపల్లి, మెడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా

లిసమర్పించవలసిన పత్రాలు:

పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారమ్

అవసరమైన సర్టిఫికేట్ల జిరాక్స్ ప్రతులు

లి?500/- డిమాండ్ డ్రాఫ్ట్

(»»District Medical & Health Officer, Medchal-Malkajgiri Districtµµ పేరిట)

లిఅర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత తేదీల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గారు సూచించారు. ఏ

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి

మెడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 27:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను అదనపు జిల్లా కలెక్టర్లు డిఆర్ఓ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (89) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్ఎస్ స్పోర్ట్స్ స్కూల్లో రాష్ట్ర స్థాయి సెలెక్షన్స్ విజయవంతం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 27:**సోమవారం టీజీఎస్ఎస్ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్ నందు 2026-27 సంవత్సరం రాష్ట్ర స్థాయి ఎంపికలు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఎంపికలలో భాగంగా మొదటి రోజు జోన్- 1 కు చెందిన 7 జిల్లాలు ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్ మరియు పెద్దపల్లి నుంచి విద్యార్థులు మొత్తం 106 (బాలికలు-54 మరియు బాలురు-52) పాల్గొన్నారు.

జిల్లాల వారీగా పాల్గొన్న విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి:

ఆదిలాబాద్ 7 బాలికలు, 9 బాలురు; జయశంకర్ భూపాలపల్లి 9 బాలికలు, 9 బాలురు: కొమరంభీం ఆసిఫాబాద్ 7 బాలికలు, 9 బాలురు; మంచిర్యాల- 9 బాలికలు, 7 బాలురు; ములుగు - 9 బాలికలు, 6 బాలురు; నిర్మల్ - 9 బాలికలు, 6 బాలురు; పెద్దపల్లి - 4 బాలికలు, 6 బాలురు.

ఈ సెలెక్షన్ ప్రక్రియలో విద్యార్థులకు హైట్, వెయిట్, స్టాండింగ్ వెర్రికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ, మెడిసిన్ బాల్ త్రో, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ షటిల్ రన్, 100 మీటర్ ఫ్లై స్టార్ట్, 800 మీటర్ రన్నింగ్ వంటి శారీరక పరీక్షలు నిర్వహించబడగా, అదనంగా ప్రభుత్వ వైద్యులు చే మెడికల్ పరీక్షలు కూడా నిర్వహించబడినవి.

ఈ మొత్తం సెలెక్షన్ ప్రక్రియను పారదర్శకంగా మరియు క్రమబద్ధంగా నిర్వహించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నుండి డిప్యూట్ అయిన కోచెస్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ రవీందర్ గారు, మరియు స్పోర్ట్స్ స్కూల్ (హకీంపేట్) ఓఎస్డీడి శ్రీ టి. మమత గారి ఆధ్వర్యంలో విద్యార్థుల స్క్రీనింగ్ నిర్వహించబడింది.

# ఇంధన సరఫరాపై అదనపు కలెక్టర్ సమీక్ష



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 27:**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షతన ఇంధన సరఫరాపై ఆయిల్ కంపెనీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.పానిక్ కొనుగోళ్ల వల్ల అమ్మకాలు రెట్టింపు అయ్యాయి. కొన్ని బంకుల్లో తాత్కాలిక కొరత ఏర్పడింది.

IOCL, BPCL, HPCL సంస్థలు సరఫరా పెంచాయి. డిపోలు అర్ధరాత్రి 12 వరకు పనిచేస్తున్నాయి.

నేటి సాయంత్రానికి 80-90% బంకులకు స్టాక్ చేరుతుంది. మిగతావి రేపటి ఉదయానికి పూర్తవుతాయి.

జిల్లాలో తగినంత నిల్వలు ఉన్నాయని, ప్రజలు పానిక్ కొనుగోళ్లు చేయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

బంకుల వద్ద రద్దీ నియంత్రణకు పోలీసుల సహకారం తీసుకుంటామని తెలిపారు.

1-2 రోజుల్లో పరిస్థితి సాధారణ స్థితికి వస్తుందని అధికారులు తెలిపారు.

# కన్నాయిగూడెం మండల కేంద్రంలో లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 26 కన్నాయిగూడెం** లిజెండా ఆవిష్కరించిన సీనియర్ నేత కావేరి చిన్ని కృష్ణ భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో నే కాకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఆవిష్కరణలు అత్యంత వైభవంగా అత్యంత వైభవంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించబడ్డాయి. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, గౌరవ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పార్టీని స్థాపించిన నాటి పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఈ సంబరాలు జరిగాయి.

ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగు నియోజకవర్గం ఇన్చార్జి వాడే నాగజ్యోతి గార్ల పిలుపు మేరకు, కన్నాయిగూడెం మండల కేంద్రంలోని కాకుండా మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన గ్రామ కమిటీ అధ్యక్షులు భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది బి

ఈ సందర్భంగా మండలంలోని తెలంగాణ గద్దెల వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి కావేరి చిన్ని కృష్ణ సీనియర్ నాయకులు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది

, నాయకులకు మరియు కార్యకర్తలకు ఆవిర్భావ శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేశారు.లిబి

ఈ సందర్భంగా కావేరి చిన్ని కృష్ణ మండల సీనియర్ నాయకులు మెజార్ కిషోర్ మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ సర్పంచ్ కాంటెస్ట్ డు కొండగరుల వెంకటయ్య మాజీ మండల అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ మాట్లాడుతూ

అసాధ్యమన్న తెలంగాణను సుసాధ్యం చేసేందుకు కేసీఆర్ పార్టీని స్థాపించి,

కోట్లాది మంది ప్రజల ఆశయాలను నెరవేర్చారని కొనియాడారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధించడమంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం ద్వారా ఆర్టికల్ 3ని సవికరించు బోధించు పోరాడు అనే నినాదంతో మాజీ ముఖ్యమంత్రివర్యులు 10 సంవత్సరాలు అన్ని వర్గాల ప్రజలను సబ్బండ వర్గాల జాతులను ఏకం చేసి పరిపాలించినటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి చావు నోట్లో తలపెట్టి ఉద్యమాన్ని ఉగ్రూతలు ఇచ్చిన మన చంద్రశేఖరుడు మాది సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపినటువంటి అగ్రగామిగా నిలిపి జిడిపిలో నెంబర్ వన్ రంగాలలో అభివృద్ధి చేసి దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా పేరు తీసుకురావడం జరిగింది ఎన్నో త్యాగాల తోటి తమ పదవులను గడ్డి పూసలక్క విసిరేసి రాజీనామాలు వేసి తెలంగాణ సాధించి సాధించిన రాష్ట్రానికి 10 సంవత్సరాలు సీఎం అయినటువంటి గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతుబంధు రైతు బీమా మహిళా సాధికారతన ఆడపిల్ల పెళ్లికి కల్యాణ లక్ష్మి వృద్ధులకు పెన్షన్లు చేనేత కార్మికులకు బీడీ కార్మికులకు ఏ రాష్ట్రంలో ఉన్నటువంటి పెన్షన్లు ఉచిత విద్య గురుకులాలు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు రెవెన్యూ డివిజన్లో మున్సిపాలిటీలు మండలాలు గ్రామపంచాయతీలు ప్రతి గ్రామానికి వైకుంఠధామాలు ట్రాక్టర్లు పల్లె పదాలు క్రీడా ప్రాంగణాలు కంటి వెలుగు ప్రోగ్రామ్స్ ఉచిత కంటి ఆపరేషన్ ఉచిత విద్యుత్తు కరెంటు 24 గంటలు ఇవ్వడంతో పాటు అంగన్వాడీ ఆశలకు టీచర్లకు హెల్త్ వర్కర్ ఆశలకు జీతాలు పెంచుతూ అనేకమైన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టి దేశానికే అన్నం పెట్టే విధంగా వరి పంట ధాన్యం తీయడం జరిగింది కొన్ని లక్షల టన్నులు ప్రపంచంలోనే ఎత్తైన ప్రాజెక్టు కట్టి 560 మీటర్లు ఎత్తి పోతల ప్రాజెక్టు జరుగుతా ఉన్నది శ్రీ సమ్మక్క సారక్క బ్యారేజ్ తో పాటు మేడిగడ్డ అన్నారం సుందిళ్ల సీతారామ ప్రాజెక్ట్ కొన్ని ఓటి ఎకరాలకు మాగానిగా మార్చిన ఘనత శ్రీ మాజీ సీఎం కేసీఆర్ కి దక్కిందని అన్నారు దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని అటువంటి పనులు మన కేసీఆర్ సొంతం అయింది.. నీళ్లకే నడకలు నేర్పినటువంటి మన కేసీఆర్

మాలిదాసి ఉద్యమంలో తెలంగాణకు ప్రాణం పోసిన కేసిఆర్ అసెంబ్లీలో తెలంగాణ అంటే నిషేధం అట్లాంటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిండు మన కేసీఆర్

జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు గారి సారథ్యంలో అన్ని మండల కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు,

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.లిబి

బిఈ కార్యక్రమంలో ఉద్యమకారులు జనగామ సమ్మయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య మాజీ సర్పంచ్ గూరేవుల పూజారి లలిత శ్రీనివాస్

దుర్గం నారాయణ మాజీ సర్పంచ్ చింతగూడెం సింగా ఏటూరు గ్రామ కమిటీ అధ్యక్షులు గద్దం నరేందర్ సత్యనారాయణ

గ్రామ కమిటీ అధ్యక్షులు దేవర సుధాకర్ లక్ష్మీపురం గ్రామ కమిటీ అధ్యక్షులు నామని తిరుపతి అధ్యక్షులు

గూరేవుల జగన్ మండల సీనియర్ నాయకులు రాజగోపాల్ సర్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు చేర్వ సమ్మయ్య

కమల మాజీ సర్పంచ్ గారు ఐలాపురం గ్రామపంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ సర్పంచు కాంటెస్ట్

చింతగూడెం గ్రామ పంచాయతీ అధ్యక్షులు గోక్కుల శ్రీనివాసు యూత్ మండల యూత్ నాయకులు దుర్గం రాజేష్

టిఆర్ఎస్వి జిల్లా నాయకులు దుర్గం రాజు దుర్గం శివ సాంబ తాటి కనుక సేన కలవచర్ల నరసింహారావు కుమ్మరి రాంబాబు హరిబాబు కుమ్మరి రాజబాబు ఉపసర్పంచ్ మాజీ గుమ్మ రమేష్ జాడి మహేష్ యూత్ లీడర్ జనగం శ్రీనివాస్ మండలాస్ సీనియర్ నాయకులు జనగామ రవీందర్ మండల సీనియర్ నాయకులు జనగాం దుర్గారావు మండల సీనియర్ నాయకులు కావేరి సూరయ్య మండల నాయకులు కావేరి సమ్మయ్య జనగాం ఎల్లయ్య ఆటోవాలా లీడర్ నాయకుడు కంతనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పాపారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కన్నాయిగూడెం మండలం రైతు వేదికలో బి టి టి ఏటూరునాగారం ఆధ్వర్యంలో



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 27 ఏటూరునాగారం** బిరైతు సంఘాలకు శిక్షణ మరియు అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఆత్మ కమిటీ చైర్ పర్సన్ కర్ల అరుణ

ఈ సందర్భంగా ఆత్మ చైర్ పర్సన్ కర్ల అరుణ మాట్లాడుతూ:

జీవన ఎరువులు, జీవ పురుగు మందుల తాయారి మరియు వివిధ పంటల పై వాడకం పై సమీక్షా సమావేశం నిర్వహించమన్నారు...

అనంతరం ప్రభుత్వం సబ్సిడీ తో ఇస్తున్న కూరగాయల విత్తనాలు ప్యాకెట్స్ రైతులకు పంపిణి చేశారు...

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి తో పని చేస్తుందని అన్నారు...

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

## హిజ్రా దారుణ హత్య

తాడిపత్రి తాడిపత్రిలో దారుణం జరిగింది. హిజ్రాల మధ్య గ్యాంగ్ వార్ చెలరేగి హిజ్రా మల్లిక దారుణహత్యకు గురయింది. దుండగులు కిడ్నాప్ చేసి.. హత్య చేసి.. రైలు పట్టాలపై పడేసారు. తాడిపత్రి మండలం చల్లావారిపల్లి వద్ద ఘటన జరిగింది. హిజ్రా కిడ్నాప్ దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. మల్లికను హిజ్రాలు ఆటోలో కిడ్నాప్ చేసారు. తాడిపత్రిలో నెలకొన్న గ్యాంగ్ వార్ లో భాగంగానే హిజ్రా హత్యగా పోలీసులు భావిస్తున్నారు. తాడిపత్రి పోలీసు స్టేషన్ ఎదుట మల్లిక మృతదేహంతో హిజ్రాలు ధర్నా నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com